




Truth of News

PRGI Reg No: APTEL/26/A4781

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్








అన్నమయ్య జిల్లా | సంపుటి: 03 | సంచిక : 25 | గురువారం 03 సెప్టెంబర్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## ఇరాన్‌లో పెళ్లివేడుకపై బాంబుదాడి

- ఐదుగురు మృతి, పలువురికి గాయాలు
- అమెరికాకు గుణపాఠం చెబుతాం: సుప్రీం లీడర్ ఖమేనీ
- పట్టాయాకు 'అబ్రహాంలింకన్'
- తమ ఆధీనంలోనే హోర్ముజ్ జలసంధి: డొనాల్డ్ ట్రంప్



టెహ్రాన్/వాషింగ్టన్- సూర్య వాస్తవం

పశ్చిమాసియాలో మరోమారు యుద్ధమేఘాలు అలముకుంటున్నాయి. రెండు రోజుల క్రితం అమెరికా ఇరాన్‌పై క్షిపణి దాడులతో విరుచుకుపడగా బుధవారం వేకువజామున ఓ పెళ్లి వేడుక జరుగుతున్న ఇంటిపై క్షిపణి దాడికి దిగింది. ఈ దాడిలో ఓ చిన్నారి సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని ఇరాన్ ప్రకటించింది. ఈ దాడిపై తీవ్రంగా మండిపడింది. హోర్ముజ్‌పై ఆధిప త్యం కోసం అమెరికా ప్రయత్నిస్తోంది. మరోపక్క ఆ ప్రాంతంలో కాలు కూడా మోపనీయబోమని ఇరాన్ హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో - మిగతా 2లో..

## 'అయోధ్య' ట్రస్ట్ తొలి సీఈవోగా జితేంద్ర మిశ్రా

- 5,585 దరఖాస్తులను ఏఐ, మాన్యువల్‌గా పరిశీలించి.. మిశ్రా పేరు ఖరారు
- 'ఆపరేషన్ సింధూర్'లో వెస్టర్న్ ఎయిర్ కమాండ్‌కు నాయకత్వం
- 39 ఏళ్లపాటు వాయుసేనలో సేవలు



లక్నో- సూర్య వాస్తవం

'ఆపరేషన్ సింధూర్' సమయంలో వెస్టర్న్ ఎయిర్ కమాండ్‌కు నాయకత్వం వహించిన ఎయిర్ మార్షల్ (రిటైర్డ్) జితేంద్ర మిశ్రాను అయోధ్య రామాలయ నిర్వహణ, - మిగతా 2లో..



## కేసులు ఉపసంహరణ

- రైతులు, టీచర్ల డిమాండ్లు పరిష్కరిస్తాం
- అసెంబ్లీలో తమిళనాడు సీఎం విజయ్
- నీట్ ఆందోళనల విద్యార్థులపై కేసులు ఎత్తేయండి: సీపీఐ

చెన్నై - సూర్య వాస్తవం

ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, తమ డిమాండ్ల సాధన కోసం గత ప్రభుత్వ పాలనలో శాంతియుతంగా నిరసన తెలియజేసిన రైతులు, ఉపాధ్యాయులపై పెట్టిన అన్ని కేసులను ఉపసంహరించుకోవాలని నిర్ణయించామని తమిళనాడు సీఎం విజయ్ ప్రకటించారు. రైతులు, ఉపాధ్యాయులకు టీవీకే ప్రభుత్వం - మిగతా 2లో..

# ఆగని మృత్యుఘోష

- నేపాల్‌లో 1,244కు చేరిన మృతుల సంఖ్య
- ఇంకా ఐదువేలకు పైనే గల్లంతు
- 6,541మందిని రక్షించిన సహాయక బృందాలు
- మృతదేహాల గుర్తింపు, అప్పగించడంలో తీవ్ర జాప్యం
- భారత్‌కు ప్రధాని బాలేన్ షా ధన్యవాదాలు



ఖాట్మాండు - సూర్య వాస్తవం

నేపాల్ వరదల్లో మరణించిన వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. వరద సంభవించిన జిల్లాల్లో ఎక్కడ చూసినా బురదలో శవాల దిబ్బలే కనిపిస్తున్నాయి. వరద ప్రళయంలా విరుచుకుపడి ఈ ప్రాంతంలో మరణమృదంగం కొనసాగించింది. ఎనిమిది రోజులైనా నేపాల్‌లో మృత్యుఘోష ఇంకా ఆగడం లేదు. బుధవారం నాటికి 1,244కు మృతుల సంఖ్య చేరింది. ఇంకా ఆచూకీ లభించని వారి సంఖ్య ఐదువేలకు పైగానే ఉంది. వీరిలో 583 మంది విదేశీయులు, 83 మంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు. మరోపక్క కురుస్తున్న వర్షాలతో ప్రధాన నదుల్లో పెరుగుతున్న నీటిమట్టాలు ప్రజలను తీవ్ర భయభ్రాంతాలకు గురిచేస్తోన్నాయి. నేపాల్‌లో సంభవించిన భారీ ఆకస్మిక వరదల కారణంగా మరణించిన వారి సంఖ్య బుధవారం నాటికి 1,244కు చేరిందని, దాదాపు 5000 మందికి పైగా ఇంకా గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. వర్షం, శిథిలాల మధ్య సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నేపాల్‌లోని ఒక్క చిత్వాన్ జిల్లాలోనే అత్యధికంగా 348 మృతదేహాలను వెలికితీశారు. 6,541 మందిని సహాయక బృందాలు కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. నేపాల్ పోలీసుల వివరాల ప్రకారం, చిత్వాన్ నుంచి 348 మృతదేహాలు, నవల్పరాసి తూర్పు నుంచి 217, నవల్పరాసి పశ్చిమ నుంచి 190 మరియు నువాకోట్ నుంచి 155 మృతదేహాలను వెలికితీశారు. అలాగే గోర్ఖా నుంచి 66, ధాడింగ్ నుండి 59, రసువా నుంచి 45, తనహు నుంచి 38 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు.

1,113 మృతదేహాలకు పోస్టుమార్టం, చట్టపరమైన గుర్తింపు ప్రక్రియలు పూర్తయ్యాయని, 95 మృతదేహాలను బంధువులకు అప్పగించామని పోలీసులు తెలిపారు. తప్పిపోయిన తమ బంధువులను గుర్తించడంలో కుటుంబాలకు సహాయపడటా నికి, 911 గుర్తుతెలియని మృతదేహాల వివరాలను నేపాల్ పోలీస్ వెబ్‌సైట్‌లో - మిగతా 2లో..



## సోనియా ఉదాహరణ..

- రామాయణంపై కర్ణాటక సీఎం డీకే శివకుమార్ వ్యాఖ్యలు
- రాముడి కన్నా సీతాదేవి పాత్ర గొప్పదన్న డీకే శివకుమార్
- ఆమె త్యాగాలు, పోరాటాలు మహిళలకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య
- సోనియా గాంధీ త్యాగాన్ని ఉదహరించిన కర్ణాటక సీఎం
- మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం
- బెంగళూరు టన్నెల్ రోడ్డుకు మద్దతివ్వాలని పారిశ్రామికవేత్తలకు పిలుపు

బెంగళూరు- సూర్య వాస్తవం

కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రామాయణంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాముడి కంటే సీతాదేవి పాత్ర ఎంతో గొప్పదని, ఆమె చేసిన త్యాగాలు, ఎదుర్కొన్న కష్టాలు మహిళలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. బుధవారం బెంగళూరులో మహిళా పారిశ్రామికవేత్తల సంఘం నిర్వహించిన 'టుగెదర్ వియ్ గ్రో' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా - మిగతా 2లో..



## ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి..

- ఇడుపులపాయలో జగన్ నివాళి
- తండ్రి సమాధి వద్ద అంజలి ఘటించిన వైఎస్ జగన్
- కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ విజయమ్మ, భారతి, కుటుంబ సభ్యులు
- వైఎస్సార్‌ను స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు

- మిగతా 2లో..

## అనకాపల్లి మరో రంగారెడ్డి అవుతుంది..

- ఇది ఖాయం.. రాసిపెట్టుకోండి: సీఎం చంద్రబాబు
- పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి చేరిన గోదావరి జలాలు
- రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామన్న హామీని నెరవేర్చామని చెప్పిన సీఎం చంద్రబాబు
- భవిష్యత్తులో సింహాచలం, అరసవల్లికి నీటిని తరలిస్తామని ప్రకటన
- గత ప్రభుత్వం విధ్వంసం చేస్తే, తాము అభివృద్ధి చేస్తున్నామని విమర్శ
- ఉత్తరాంధ్రను ఉన్నతాంధ్రగా మార్చడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి



అనకాపల్లి - సూర్య వాస్తవం

ఉత్తరాంధ్ర దశాబ్దాల కలను సాకారం చేస్తూ, పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు అనకాపల్లి గడ్డపై అడుగుపెట్టాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం సాధించిన ఈ చారిత్రక ఘట్టానికి గుర్తుగా అనకాపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి - మిగతా 2లో..



## గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతం చేద్దాం

- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం
- డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో ఇన్వెస్ట్ తెలంగాణ సదస్సు
- 416.18 ఎకరాల అప్పగింతకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- రక్షణ శాఖ కోరిన మేరకు మొత్తం 1,500 ఎకరాల భూసేకరణకు అంగీకారం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# ‘అయోధ్య’ ట్రస్ట్ తొలి సీఈవోగా జితేంద్ర మిశ్రా

(మొదటిపేజీ తరువాయి)

కార్యకలాపాలను పర్యవేక్షించే ‘శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్’కు తొలి సీఈఓగా బుధవారం నియమించినట్లు ట్రస్ట్ అధికారులు తెలిపారు. 5,585 దరఖాస్తుల నుంచి ఎంపిక చేసిన ముగ్గురు అభ్యర్థుల జాబితాలో మిశ్రా పేరు ఖరారైంది. ఆలయ విరాళాల దుర్విని యోగం ఆరోపణల నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. రిటైర్డ్ జస్టిస్ ప్రమోద్ కోహ్లీ నేతృత్వంలోని ఈ సెర్చ్ కమిటీలో రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ విష్ణుకాంత్ చతుర్వేది, మాజీ శాస్త్రవేత్త సురేష్ హావారే సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ తన తుది నివేదికను మంగళవారం ట్రస్ట్ కోశాధికారి గోవింద్ దేవ్ గిరికి సమర్పించింది. అభ్యర్థుల నాయకత్వ లక్షణాలు, నిర్వహణ నైపుణ్యం, నిజాయితీ, దూరదృష్టిని అంచనా వేసిన తర్వాత ‘అత్యంత అర్హత కలిగిన ముగ్గురు నిపుణులను’ సిఫార్సు చేసినట్లు కమిటీ కార్యదర్శి సమీర్ పాండా తెలిపారు. విరాళాల చోరీ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ట్రస్ట్ సమావేశం కావడం ఇది మూడవసారి. సీఈఓ ఎంపిక ప్రక్రియలో కృత్రిమ మేధస్సు(ఏఐ) సహాయంతో కూడిన పరిశీలనతో పాటు మాన్యువల్ (ప్రత్యక్ష) అంచనా కూడా జరిగిందని ట్రస్ట్ అధికారులు తెలిపారు. వచ్చిన 5,585 దరఖాస్తులలో, 3,577 మంది అభ్యర్థులు 600 మార్కుల విధానం ఆధారంగా మూల్యాం కనం కోసం వివరాలను సమర్పించారు. తదుపరి దశలో, 470 లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన 108 మంది అభ్యర్థులను వర్చువల్ ఇంటరాక్షన్ల కోసం ఎంపిక చేశారు.

ఆ తర్వాత ఆగస్టు 11 మరియు 12 తేదీలలో అయోధ్యలో 16 మంది అభ్యర్థులను ప్రత్యక్షంగా ఇంటర్వ్యూ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని డియోరియా జిల్లాకు చెందిన మిశ్రాకు ‘ఆపరేషన్ సింధూర్’లో ఆయన పోషించిన పాత్రకు ‘సర్వోత్తమ యుద్ధ సేవా పతకం’ లభించింది. తన సుదీర్ఘ సైనిక సేవా కాలంలో ఆయనకు ‘అతి విశిష్ట సేవా పతకం’ ‘విశిష్ట సేవా పతకం’ కూడా లభించాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1986 డిసెంబర్ 6న భారత వైమానిక దళంలో ఫైటర్ పైలట్‌గా నియమితులైన మిశ్రా, 2026 ఏప్రిల్ 30న పదవీ విరమణ చేసే ముందు 39 సంవత్సరాలకు పైగా సేవలందించారు.

# సోనియా ఉదాహరణ..

(మొదటిపేజీ తరువాయి)

పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీని ఆయన ఉదాహరణగా చూపారు. ఇందిరా గాంధీ మరణం, భర్త రాజీవ్ గాంధీ హత్య వంటి ఎన్నో విషాదాలను ఎదుర్కొని ఆమె పార్టీని నడిపించారని గుర్తుచేశారు. రెండుసార్లు ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌కు ఆ పదవిని ఇచ్చారని, ఇది మహిళల త్యాగనిరతికి నిదర్శనమని చెప్పారు. సవాళ్లను అధిగమించి వ్యాపారాలు నిర్మించిన మహిళా పారిశ్రామికవేత్తలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు.

గ్రామ పంచాయతీల నుంచి పార్లమెంటు వరకు మహిళల నాయకత్వం అవసరమని డీకే శివకుమార్ అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సాధికారతకు కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ‘శక్తి’ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, ‘గృహలక్ష్మి’ పథకం కింద 1.22 కోట్ల మంది మహిళలకు నెలకు రూ. 2,000 అందిస్తున్నామని వివరించారు. అనంతరం బెంగళూరులో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రతిపాదించిన టన్నెల్ రోడ్డు ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. రాజకీయ కారణాలతో కొందరు ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నారని, పారిశ్రామికవేత్తలుగా దీనికి మద్దతుగా గళం విప్పాలని కోరారు. కష్టపడి పనిచేస్తే ఫలితం తప్పక ఉంటుందని, మహిళా పారిశ్రామికవేత్తలు ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని సూచించారు. కర్ణాటక అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# కేసులు ఉపసంహరణ

(మొదటిపేజీ తరువాయి)

అండగా ఉంటుందని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని సీఎం ప్రకటించారు. బుధవారం తమిళనాడు అసెంబ్లీ బడ్జెట్ సెషన్స్‌లో భాగంగా రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు భారీ ఎత్తున కేటాయింపులను ప్రకటించారు. అనంతరం సీఎం విజయ్ మాట్లాడుతూ.. 2021 నుంచి 2026 ఏప్రిల్ వరకు తమ హక్కులు, న్యాయమైన డిమాండ్ల సాధనకు రైతులు, ఉపాధ్యాయులు చేసిన శాంతియుత పోరాటంపై గత ప్రభుత్వం పెట్టిన కేసులన్నింటినీ ఉపసంహరించు కుంటామని స్పష్టం చేశారు. సిప్కాట్‌కు వ్యతిరేకంగా జరిగిన నిరసనలో దొంగలపై విధించే నిరోధక చట్టాలను రైతులపై ప్రయోగించారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పరంతూరు విమానాశ్రయ నిర్మాణంలో భాగంగా తమ భూములు కోల్పోతున్నామనే ఆవేదనతో రైతులు నిరసనలు తెలియజేస్తే అక్రమ కేసులు బనాయించారని మండిపడ్డారు. రైతులు, ఉపాధ్యాయులపై అన్ని కేసులను ఎత్తేస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారు. ఇటీవల నీట్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన నిరసనలపై కూడా పలు కేసులు నమోదు చేశారని వాటిని కూడా ఎత్తేయాలని సీపీఐ పార్టీ సీఎం విజయ్‌కు విజ్ఞప్తి చేసింది.

# ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి..

**కడప- సూర్య వాస్తవం**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ఆయన తనయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంజలి ఘటించారు. తన తల్లి వైఎస్ విజయమ్మ, భార్య భారతి, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సమాధిని పుష్పగుచ్ఛాలతో అలంకరించి, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూడా ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహానేతను స్మరించుకుంటూ వారు అంజలి ఘటించారు. 2004 నుంచి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి, 2009 సెప్టెంబర్ 2న ‘రచ్చబండ’ కార్యక్రమానికి వెళ్తూ నల్లమల అటవీ ప్రాంతంలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఆయన మరణించి 17 ఏళ్లు గడుస్తున్నా, ప్రజలు ఆయన్ను నేటికీ స్మరించుకుంటూనే ఉన్నారు.

# ఇరాన్‌లో పెళ్లివేడుకపై బాంబుదాడి

(మొదటిపేజీ తరువాయి)

ఆ ప్రాంతంలో సముద్రమైన్లను మోహరించడంతో పలు రవాణా నౌకల రాకపోకలకు ఆటంకాలు ఏర్పడ్డయి. పలు నౌకలు వాటిబారిన చిక్కు కొని ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇరాన్‌లోని కుహెస్తాక్ నగరంలో బుధవారం తెల్లవారుజామున ఓ నివాసంపై దాడి జరిగిందని ఇరా న్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి ప్రకటించారు. ఈ దాడిలో ఐదుగురు మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయని తెలిపారు.

గాయపడిన వారిలో అత్యధికులు మహిళలు, చిన్నారులు ఉన్నారని స్థానిక మీడియాకు తెలిపారు. ఇరాన్ సైనిక లక్ష్యాలపై మాత్రమే దాడులు చేశామని అమెరికా వెల్లడించింది. దీన్ని ఇరాన్ తోసిపుచ్చింది. ఇరాన్ పెళ్లివేడుక దాడులపై సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. అమెరికా బలగాలకు మర్చిపోలేని రీతిలో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సుమారుగా నెలరోజుల విరామం అనంతరం అమెరికా మరోమారు ఇరాన్‌పై దాడులను ప్రారంభించింది. హోర్ముజ్ లోని వాణిజ్య నౌకలు, అమెరికా నౌకలపై ఇరాన్ దాడులకు ప్రతీకారంగానే ఈ దాడులు చేస్తున్నట్లు ప్రకటిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. అయితే పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొన్న సమయం నుంచి సముద్ర జలాల్లో ఉన్న అమెరికా యుద్ధ వాహక నౌక అబ్రహం లింకన్ 5వేల మంది సైనికులు, నౌకా సిబ్బందితో థాయ్‌లాండ్‌లోని పట్టాయకు బయలుదేరింది. యూఎస్ సైనికులు, ఈ పట్టణంలో విశ్రాంతి కోసం వస్తుండడంతో పట్టాయలోని 50 మంది సెక్స్ వర్కర్లను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంకోపక్క సైనిక పరంగా పూర్తిగా దెబ్బతిన్న ఇరాన్ దేశంపై అణ్వాయుధం వాడాల్సిన అవసరం లేదని ట్రంప్ పేర్కొన్నారు.

ఇరాన్ చేతికి అణ్వాయుధాలు చిక్కితే ఇజ్రాయె ల్‌కు ముప్పు తప్పదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇరాన్‌ను ఒక విఫల దేశంగా అభివర్ణించారు. హోర్ముజ్ జలసంధి తమ అదుపులోనే ఉందని ట్రంప్ ప్రకటించారు. తమ నౌకాదళం సహాయం వల్లే ఆ ప్రాంతం నుంచి అనేక నౌకలు రవాణా కొనసాగిస్తున్నాయని ట్రంప్ వైట్‌హౌస్‌లో జరిగిన సమావేశంలో విలేకరి ప్రశ్నకు సమాధానం చెప్పారు.

# ఆగని మృత్యుఘోష

(మొదటిపేజీ తరువాయి)

అప్లోడ్ చేశారు. గల్లంతైన వారి కోసం 7,912 మంది పోలీసు సిబ్బంది నాలుగు జిల్లాల్లో నిర్విరామంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. మృతదేహా లను గుర్తించడం, అప్పగించడంలో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటుంది. వరదల్లో గుర్తుతెలియని మృతదేహాలు నీరు, బురదలో ఎక్కువకాలం ఉండటంతో కుళ్లిపోతున్నాయి. దీంతో వాటిని గుర్తించడం కష్టంగా మారడంతో మృతదేహా లను పూడ్చిన చోట ప్రత్యేక నెంబరింగ్ వేస్తున్నారు. డీఎన్ఏ వివరాలను భద్రపరుస్తు న్నారు. మరోవైపు రోజురోజుకూ మృతదేహాల సంఖ్య పెరుగుతుండడంతో ఆసుపత్రుల్లోని పోస్టుమార్టం వా ర్డులు కూడా సరిపోవడం లేదని యంత్రాంగం పేర్కొంది.

**భారత్‌కు ధన్యవాదాలు: ప్రధాని బాలేన్ షా**

నేపాల్ వరదలపై పార్లమెంట్‌లో ఆ దేశ ప్రధాని బాలేన్ షా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రజలను రక్షించడమే తమ ప్రధాన ప్రాధాన్యత అన్నారు. క్లిష్ట సమయంలో దేశానికి అండగా ఉండాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు మొత్తం 11,993 మందిని రక్షించగా, 3,916 మంది ఇంకా గల్లంతయ్యారని, 95 మృతదేహాలను కుటుంబాలకు అప్పగించామని చెప్పారు. నేపాల్ మంత్రులు, ప్రజాప్రతినిధులంతా ఒకనెల వేతనం విరాళంగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 26న వరద సంభవించిన అనంతరం గంటలోపే అత్యవసర సమావేశాన్ని నిర్వహించామని తెలిపారు. తక్షణం సహాయం చేసిన భారత్, చైనాలకు బాలేన్ షా ధన్యవాదాలు తెలిపారు. హెలికాప్టర్లు, రెస్క్యూ బృందాలను రంగంలోకి దింపామన్నారు. ప్రాజెక్టు నిర్మాణ సొరంగాలలో చిక్కుకున్న 900 కార్మికుల కోసం భారత బృందాలు భారీ ఎత్తున గాలింపు చర్యలు చేపడుతున్నాయని చెప్పారు. మరోవైపు చైనా గిరాంగ్ సరిహద్దు రహదారిని తెరిచిందన్నారు. ఇంకోవైపు అమెరికాకు చెందిన క్రైసిస్ రెస్పాన్స్ ఇంటర్నేషనల్ సంస్థకు చెందిన 13 మంది సభ్యుల బృందం కూడా నేపాల్‌కు చేరుకుందని పార్లమెంట్‌కు బాలేన్ షా వివరించారు. ఈ సంక్షోభ సమయంలో బాధిత ప్రజలకు ధైర్యం, మద్దతు, భరోసా ఇవ్వాలని బాలేన్ షా నాయకులకు సూచించారు.

**భారత్ సహాయం**

ఆగస్ట్ 26న తొలివిడత భారత్ సీ జే విమానంలో 10 టన్నుల సహాయ సామాగ్రిని నేపాల్‌కు పంపింది. ఆగస్ట్ 27న సీ17లో 37.5 టన్నులు, ఆగస్ట్ 28న మూడో విడతలో 10 టన్నుల సామాగ్రితోపాటు 11మంది ప్రత్యేక వైద్యుల బృందం, ఆగస్ట్ 30న నాలుగో విడతలో 11 టన్నుల సహాయ సామాగ్రితోపాటు, ఫోరెన్సిక్స్ నిపుణులు, సొరంగంలో రెస్క్యూ పరికరాలు, సెప్టెంబర్ 2న సహాయక సామాగ్రితో పాటు, 11 మంది సభ్యుల సాంకేతిక బృందాన్ని నేపాల్‌కు పంపించింది.

**ప్రమాదస్థాయిని దాటిన మూడు నదులు**

నేపాల్‌లోని వివిధ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా మూడు ప్రధాన నదులలో నీటి ప్రవాహాలు హెచ్చరిక స్థాయిని దాటాయి. దీంతో దేశంలోని మధ్య, పశ్చిమ, తూర్పు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్మెంట్ అథారిటీ (ఎన్‌డీఆర్ఆర్ఎంఏ) అధికారులు బుధవారం కోరారు. జలవనరు లు, వాతావరణ శాఖకు చెందిన వరద అంచనా విభాగం (ఎఫ్ఎఫ్‌డీ) ప్రకారం.. సెప్టెంబర్ 2న ఉదయం 6 గంటల సమయానికి సింధులి జిల్లాలోని సున్ కోషి నది, గోర్ఖాలోని బుధి గండకి నది, దడెల్ధురాలోని మహాకాళి నది నీటి మట్టాలు హెచ్చరిక స్థాయి కంటే ఎక్కువగా ఉన్నాయి. లామ్జుంగ్ జిల్లాలోని మార్స్యాంగ్డి నది నీటి మట్టం, భుకుండే బేసి పర్యవేక్షణ కేంద్రం వద్ద రాత్రి 11:15 గంటలకు ప్రమాద స్థాయిని దాటిందని ఆ విభాగం మంగళవారం తెలిపింది. కాఠ్మండుతో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో రుతుపవనాలు చురుకుగా ఉండటంతో నిరంతరం వర్షాలు కురుస్తున్నాయి.

**నేపాల్ ఒంటరికాదు: సోనూసూద్**

ప్రముఖ నటుడు సోనూసూద్ నేపాల్ రాజధాని ఖాఠ్మాండుకు వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. కష్టకాలంలో నేపాల్ ఒంటరికా దని, బాధితులకు అండగా ఉంటానని ఎక్స్ వేదికగా ఆయన వెల్లడించాడు. చాలామంది పిల్లల తల్లిదండ్రులు వరదల్లో కనిపించ కుండా పోయారని, పునరావాసకేంద్రాల్లో చూస్తుంటే మనసు ముక్కలైపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 8 ఏళ్ల చిన్నారి తనను చూసి అంతా సర్దుకుంటుందని నవ్వుతూ చెబుతుంటే కళ్లు చెమ్మగిల్లా యన్నారు. మనం సురక్షిత ప్రాంతాల్లో ఉన్నందుకు అదృష్టవంతులమ న్నారు. ఆపన్నహస్తం అందించాలని, చేతనైనంత విరాళాలను పంపాలని సోనూ సూద్ విజ్ఞప్తి చేశారు.

# అనకాపల్లి మరో రంగారెడ్డి అవుతుంది..

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామని, దాని ఫలితమే ఈ జలయజ్ఞమని అన్నారు.

**మాట నిలబెట్టుకున్నాం.. పునర్నిర్మాణం చేస్తున్నాం**

గత ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని, ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించారని చంద్రబాబు గుర్తుచేశారు. “ఆ దీవెనల ఫలితమే నేడు అనకాపల్లికి గోదావరమ్మను తీసుకురావడం. మొన్న వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కృష్ణమ్మను మార్కాపురానికి తరలించాం. ఈరోజు పోలవరం ఎడమ కాలవ ద్వారా గోదావరిని అనకాపల్లికి తీసుకొచ్చాం. ఇది ఒక చారిత్రక ఘట్టం” అని ఆయన అన్నారు. హెలికాప్టర్‌లో వస్తున్నప్పుడు తూర్పు కనుమలు, అడవులు, వాగులను దాటుకుని తరలివస్తున్న గోదావరి జలాలను చూసి ఎంతో సంతృప్తి కలిగిందని తెలిపారు. “అనకాపల్లి బెల్లం ఎంత తీయగా ఉంటుందో, ఈ రోజు అంతే తీయగా ఎప్పటికీ గుర్తుండిపోతుంది” అని సీఎం వ్యాఖ్యానించారు.

**ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చే జల ప్రణాళిక**

ఈ జల ప్రవాహం ఇక్కడితో ఆగదని, వచ్చే ఏడాది సింహాద్రి అప్పన్న చెంతకు, ఆ తర్వాత అరసవల్లి సూర్యనారాయణ స్వామి పాదాల చెంతకు గోదావరి జలాలను తీసుకెళ్లి వంశధార నదికి అనుసంధానం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని నదులను అనుసంధానం చేసి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. “గలగల గోదావరి, బిరబిరా కృష్ణమ్మ అని పాటల్లో విన్నాం. ఇప్పుడు దానిని నిజం చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంది. ఈ జల విజయం ప్రజల విజయం,” అని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి ఈ ప్రాజెక్టును అనుసంధానించి 12 ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రూ. 3,200 కోట్లు ఖర్చు చేస్తామని, 2028 నాటికి వాటిని జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు.

**గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. “2019 నాటికి మేము పోలవరం పనులను 72% పూర్తి చేశాం. కానీ తర్వాత వచ్చిన గద్దలి పార్టీ నిర్లక్ష్యంతో డయాఫ్రం వాల్ కొట్టుకుపోయి ప్రాజెక్టు గోదావరి పాలయ్యే పరిస్థితికి వచ్చింది. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు రూ. 500 కోట్లు కూడా ఖర్చు పెట్టని ఆ నాయకుడు, తన నివాసం కోసం రుషికొండలో ప్యాలెస్‌కు రూ. 500 కోట్లు ఖర్చు పెట్టారు. ఆ డబ్బుతో నాలుగైదు ప్రాజెక్టులు పూర్తయ్యేవి” అని ఆయన ఆరోపించారు. విశాఖకు డేటా సెంటర్ వస్తే నీరు, విద్యుత్ కొరత వస్తుందని ఇప్పుడు పేటీఎం బ్యాచ్‌తో ప్రచారం చేయిస్తున్నారని, కానీ ఐదు డేటా సెంటర్లకు అవసరమైన దానికంటే వందల రెట్లు ఎక్కువ నీటిని ఇచ్చే శక్తి తమకుందని స్పష్టం చేశారు. భోగాపురం, వెలిగొండలాగే ఈ ప్రాజెక్టు క్రెడిట్‌ను కూడా దొంగిలించేందుకు గత పాలకులు ప్రయత్నిస్తారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**ఉత్తరాంధ్ర అభివృద్ధిపై దార్శనికత**

“సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు. జలం ఉంటేనే జీవం, జీవితం,” అని చంద్రబాబు అన్నారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా మొత్తం 4 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు అందుతుందని, పరిశ్రమలకు 23 టీఎంసీల నీటిని కేటాయిస్తామని వివరించారు. అదానీ డేటా సెంటర్, ఆర్సెలార్ మిత్తల్, గ్రీన్ హైడ్రోజన్, సెమీ కండక్టర్, ఫార్మా వంటి పరిశ్రమలతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయని అన్నారు. “ఒకప్పుడు హైదరాబాద్ పక్కన రంగారెడ్డి ఎలా అభివృద్ధి చెందిందో, రేపు అనకాపల్లి మరో రంగారెడ్డి అవుతుంది. ఉత్తరాంధ్ర నుండి వలసలు పోవడం కాదు, ఉత్తరాంధ్రకే వలసలు వస్తారు. ఉత్తరాంధ్ర ఉత్తమాంధ్రగా, ఉన్నతాంధ్రగా మారుతుంది. ఇది ఖాయం, రాసిపెట్టుకోండి” అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

**ప్రజలకు పిలుపు.. భవిష్యత్తుకు భరోసా**

గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పట్టిసీమ, పురుషోత్తపట్నం ద్వారా నదుల అనుసంధానం చేశానని, ఇప్పుడు అనకాపల్లికి నీరు తెచ్చానని, రాబోయే మూడేళ్లలో రూ. 35,000 కోట్లతో 36 ప్రాజె క్టులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. “పాలకులం కాదు, మీకు సేవకులం. పదవి అంటే పెత్తనం కాదు, జవాబుదారితనం. మాకు అహంకారం లేదు, అంకిత భావం ఉంది” అని అన్నారు. ప్రధాని మోదీ ‘వికసిత్ భారత్’ లక్ష్యానికి అనుగుణంగా ‘స్వర్ణాంధ్ర విజన్ 2047’తో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెడదామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతం చేద్దాం

**ఢిల్లీ- సూర్య వాస్తవం**

తెలంగాణను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ‘ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026’కు హాజరుకావాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ఆయన స్వయంగా ఆహ్వానించారు. ఢిల్లీలో రక్షణ మంత్రితో భేటీ అయిన సీఎం రేవంత్.. సదస్సులో భాగంగా ఏర్పాటు చేయనున్న ‘రక్షణ ఎక్స్‌పో-2026’ను ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డిసెంబర్‌లో నిర్వహించనున్న సదస్సులో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలపై ప్రత్యేక ప్రదర్శనలు ఉంటాయని, ఎయిర్‌షోలో సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు పాల్గొనేలా సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్రలో డీఆర్‌డీఎల్ ప్రాజెక్టు కోసం 416.18 ఎకరాల భూమిని సంవత్సరానికి కేవలం రూపాయి నామమాత్రపు లీజుతో 33 ఏళ్ల పాటు కేటాయించనున్నట్లు సీఎం తెలిపారు. రక్షణ శాఖ అవసరాల కోసం ఇప్పటికే 750 ఎకరాలు సేకరించామని, మరో 750 ఎకరాలు కలిపి మొత్తం 1500 ఎకరాలు అప్పగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఈ సమావేశంలో మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, ఎంపీలు ఎం. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## పెళ్లి పెటాకులు ఎందుకు అవుతున్నాయి..




మనదేశంలో వివాహేతర సంబంధాలు పెట్టుకుంటున్న వారి సంఖ్య అధికంగానే ఉంది. ప్రతిరోజూ వార్తల్లో అక్రమ సంబంధాల కోసం భర్తలను చంపేస్తున్న భార్యల గురించి వింటూనే ఉన్నాము. ఎందుకిలా జీవితాలు నాశనం చేసుకుంటున్నారని తిట్టుకుంటూ ఉంటాము. అయితే దీని వెనక అనేక సామాజిక, మానసిక, ఆర్థిక కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఒక వయసు దాటాక ఆ వ్యక్తులు ఎదుర్కొనే పరిస్థితులు, మారుతున్న జీవనశైలి.. అన్నీ కలిపి వారిని అక్రమ సంబంధాల వైపు ఆకర్షితులయ్యేలా చేస్తాయని చెబుతున్నారు. పెళ్లయిన తర్వాత జీవితాంతం ఒక్క జీవిత భాగస్వామితోనే ఉండాలన్నది భారతీయ సాంప్రదాయం. కానీ పెళ్లైన పదేళ్ల తర్వాత ఎక్కువ మంది తమ భాగస్వాములను మోసం చేస్తున్నారు. పురుషులు మాత్రమే కాదు మహిళలు కూడా ఇలాంటి పనులు అధికంగానే చేస్తున్నారు. ముఖ్యంగా 35 నుంచి 40 ఏళ్ల లోపు ఉన్న మహిళలు అక్రమ సంబంధాల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుంది? దీనికి కారణాలేంటో కూడా వివరిస్తున్నారు నిపుణులు. ఆ మధ్య మియాపూర్ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి ట్యాంక్ బండ్ మీద నుంచి దూకేసి ఆత్మహత్య చేసుకున్నాడు. దీని వెనక ఒక బలమైన కారణం ఉంది. అతని భార్య ఇష్టానుసారంగా తిరిగేది. అనేక మందితో వివాహేతర సంబంధం పెట్టుకునేది. ఈ విషయం అతడికి తెలుసు. వివాహం జరిగి.. పిల్లలు ఉండడంతో భార్య చేసిన తప్పులను అతను క్షమించాడు. చివరికి ఆమె తన ప్రియుళ్ళను ఇంటికి తీసుకురావడం మొదలుపెట్టింది. వారితో సన్నిహితంగా ఉన్నప్పుడు వీడియోలు షూట్ చేయించుకుని.. వాటిని చూస్తూ ఆనందించేది. అయితే ఆ వీడియోలు బయటికి రావడంతో ఆమె భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. కేవలం ఇది అతని స్టోరీ మాత్రమే కాదు. సమాజంలో చాలామంది మగాళ్ల పరిస్థితి ఇప్పుడు ఇలానే మారిపోయింది. ఓ టీవీ ఇంటర్వ్యూలో ఓ మహిళ మానసిక విశ్లేషకురాలు సంచలన విషయాలను వెల్లడించారు. ఒకప్పుడు మగవాళ్ళు వివాహేతర సంబంధాలు పెట్టుకునేవారని.. ఆ సంబంధాలను వారు స్టేటస్ సింబల్ లాగా భావించే వారిని.. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయిందని.. మగవాళ్ళ స్థానంలోకి ఆడవాళ్లు వచ్చేసారని ఆమె చెప్పేసింది. తన వద్దకు వచ్చే వారిలో ఎక్కువ శాతం కేసులు ఇవే ఉన్నాయని ఆమె చెప్పడం ఆందోళన కలిగిస్తోంది. పైగా నేటి కాలంలో 90% భర్తలు ఇలానే ఉన్నారని.. తమ భార్యలు వివాహేతర సంబంధాలు పెట్టుకున్నప్పటికీ సర్దుకొని ఊరుకుంటున్నారని ఆమె చెప్పుకొచ్చింది. అప్పటికే పెళ్లి కావడం.. పిల్లలు కూడా పుట్టడంతో.. భార్య ఎన్ని తప్పులు చేసిన సరే భర్తలు నిశ్శబ్దంగా ఉండిపోతున్నారని.. పిల్లల కోసం అన్నింటినీ త్యాగం చేస్తున్నారని ఆ మహిళ మానసిక విశ్లేషకురాలు వాపోయింది. భార్యలు ఎన్ని తప్పులు చేసినా సరే భర్తలు నిశ్శబ్దంగా ఉండి పోవడం వల్ల.. కొంతమంది రెచ్చిపోతున్నారని.. విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని ఆ మహిళ మానసిక విశ్లేషకురాలు చెప్పుకొచ్చింది. ఇష్టానుసారంగా తిరిగే మహిళలు కౌన్సిలింగ్ ద్వారా కూడా మారే అవకాశం లేదని ఆ మహిళ విశ్లేషకురాలు వాపోయింది. మరో వైపు పురుషుల శృంగార సామర్థ్యంపై నిర్వహించిన ఓ తాజా సర్వేలో విస్తుగొలిపే విషయాలు వెల్లడయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పురుషుల్లో సగం మంది అంగస్తంభన సమస్యలతో బాధపడుతున్నారట. 50 ఏళ్ల లోపు ఉన్న పురుషుల్లో 50 శాతం మంది ఈ సమస్యతో సెక్స్‌ను ఎంజాయ్ చేయలేకపోతున్నారని తేలింది. లండన్‌లోని కింగ్స్ కాలేజీ పరిశోధకులు నిర్వహించిన సర్వేలో.. పురుషుల లైంగిక సామర్థ్యం రోజు రోజుకు తగ్గిపోతోందని వెల్లడైంది. వాళ్లు నిర్వహించిన సర్వేలో బ్రెజిల్‌లోని పురుషుల్లో 40 ఏళ్లలోపు వాళ్లలో.. 35.6 శాతం మంది 18-25 వయస్కులు అంగస్తంభన సమస్యతో మదనపడుతున్నారు. 30.7 శాతం మంది 26-40 ఏళ్ల వయస్కులు ఈ సమస్యతో మానసికంగా కుంగిపోతున్నారు. రోజూవారీ జీవితంపై పడిన ప్రభావమే.. ఈ సమస్యకు కారణమని, ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడి వల్ల దీని బారిన పడుతున్నారని తేలింది. హృద్రోగ సమస్యలు, మతిమరుపు, అకాల మరణం లాంటివి కూడా ఏర్పడుతున్నాయని పరిశోధకులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 2025 నాటికి 322 మిలియన్ల పురుషులు అంగస్తంభన సమస్యను ఎదుర్కొంటారని వెల్లడించారు. 1995లో ఆ సంఖ్య 152 మిలియన్లుగా ఉండేది. యూకేలో 11.7 మిలియన్ల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని, ప్రతి 8 మందిలో ఒకరు బాధితులేనని పేర్కొన్నారు. లైఫ్ స్టైల్ మార్చుకుంటే ఈ సమస్య నుంచి గట్టెక్కవచ్చని తెలిపారు. బరువు తగ్గడం, ధూమపానానికి దూరంగా ఉండటం, ఆరోగ్యకర ఆహారం తినడం, ప్రతి రోజూ వ్యాయామం చేయడం వల్ల అంగస్తంభన సమస్యలను దూరం చేసుకోవచ్చని వివరించారు. ఇటువంటి మనసు కలిగి ఉన్నవాళ్లు పిల్లల్ని కూడా సరిగా పెంచలేరని.. పిల్లలపై కూడా ఆ ప్రభావం పడుతుందని ఆ మహిళ విశ్లేషకురాలు వివరించింది. ఇటువంటి వాళ్లను సాధ్యమైనంతవరకు మార్చేందుకు భర్తలు ప్రయత్నించాలని.. లేనిపక్షంలో దూరంగా ఉండటమే మంచిదని ఆమె చెప్పుకొచ్చారు. తమ సంబంధాలకు అడ్డుపడే వారిని ఏదైనా చేసే మనస్తత్వం ఇటువంటి మహిళల్లో ఉంటుందని.. అటువంటి మహిళలకు గట్టి గుణపాఠం చెబితేనే బాగుంటుందని ఆ మహిళా విశ్లేషకురాలు చెప్పింది. ఆమె మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనం కలిగిస్తోంది. దంపతుల్లో చాలామందికి ఇతరులతో తమ జీవిత భాగస్వామిని పోల్చి చూసుకునే బలహీనత ఉంటుంది. తాను ఆశించినట్టు భర్త లేడనో, సంసార సుఖం విషయాన్ని పట్టించుకోవడం లేదనో అసంతృప్తికి లోనవుతుంటారు. ఈ అసంతృప్తిలో వివాహేతర సంబంధాల ఉచ్చులో పడుతుంటారు. విషయం బయటపడ్డాక కాపురాలు కూలుతుండటం ఇటీవల కాలంలో ఎక్కువైంది. వివాహేతర సంబంధాలు విభేదాలకు కారణమై చివరికి విడాకుల వరకు వెళ్తున్నాయి. ఇష్టపడి పెళ్లి చేసుకున్న వారిలోనూ ఈ సమస్య ఉండటం, అదీ పెళ్లయ్యాక గోల్డెన్ పీరియడ్‌గా చెప్పుకునే మూడేళ్లలోపే ఈ సమస్యలు రావడం గమనార్హం. ఓ సర్వే ప్రకారం మన దేశంలో ఏటా విడాకులు తీసుకుంటున్న జంటలు 13 లక్షల 60 వేల మంది వరకు ఉన్నారని అంచనా. విడాకులు తీసుకుంటున్న వారిలో విడిగా ఉండేందుకు ఇష్టపడుతున్న మహిళల సంఖ్య అధికం. ఈశాన్య రాష్ట్రాల్లో ఈ సంఖ్య మరీ ఎక్కువగా ఉంది. మిజోరాంలో విడాకుల కేసులు అధికంగా ఉంటున్నాయి. అలాగే కులాంతర వివాహాలు అక్కడే ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలా ఒంటరిగా ఉండే మహిళలు కూడా పరాయి పురుషుని సాన్నిహిత్యాన్ని కోరుకుంటున్నారు.

# పేదవాడి కన్నీరు తుడిచిన ప్రజానేత వైఎస్సార్

- "వైఎస్సార్ అడుగుజాడల్లోనే ప్రజా సంక్షేమం"
- సంక్షేమానికి సరికొత్త చిరునామాగా నిలిచిన మహానేత..
- నాయుడుపేటలో ఘనంగా 17వ వర్ధంతి వేడుకలు
- ప్రజల గుండెల్లో మహానేత చిరస్థానం..
- ఆయన ఆశయాలను జగన్ ముందుకు తీసుకెళ్లారు: మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట- సూర్య వాస్తవం:** పేదవాడి కన్నీటిని తుడిచి.. రైతన్నకు భరోసా కల్పించి.. విద్య, వైద్యాన్ని సామాన్యుడి చెంతకు చేర్చి.. సంక్షేమమే పాలనకు ప్రామాణికంగా నిలిచిన మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య కొనియాడారు. దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా నాయుడుపేట పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యతో పాటు పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### పేదవాడి గడపకు సంక్షేమాన్ని చేర్చిన మహానేత

ఈ సందర్భంగా కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ.. వైఎస్సార్ ఒక రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా, పేద ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించిన ప్రజానాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో ఆయన పరిపాలన సాగించారని పేర్కొన్నారు.

వైఎస్సార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం పేదలకు విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకురావడంతో పాటు రైతులకు అండగా నిలిచే విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశారని గుర్తు చేశారు. ప్రజల జీవితాల్లో ప్రత్యక్షంగా మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ఆయన తీసుకున్న నిర్ణయాలు అప్పట్లోనే కాకుండా నేటికీ ప్రజల జ్ఞాపకాల్లో నిలిచాయని అన్నారు.

### ఆరోగ్యశ్రీతో పేదవాడికి వైద్య భరోసా

పేద కుటుంబాల్లో అనారోగ్యం వస్తే వైద్యం చేయించుకోవడం పెద్ద ఆర్థిక భారంగా మారే పరిస్థితుల్లో ఆరోగ్యశ్రీ వంటి పథకంతో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైఎస్సార్ చర్యలు చేపట్టారని కిలివేటి అన్నారు. ఆసుపత్రి ఖర్చులు భరించలేక పేద కుటుంబాలు అప్పులపాలు కాకూడదనే ఆలోచనతో వైద్య రంగంలో సంక్షేమానికి కొత్త దిశను చూపారని కొనియాడారు. పేదవాడి ప్రాణానికి కూడా సమాన విలువ ఉందనే భావనను పాలనలో ప్రతిబింబించిన నాయకుడిగా వైఎస్సార్ నిలిచారని అన్నారు.

### రైతన్నకు అండగా నిలిచిన రైతు పక్షపాతి

వ్యవసాయ రంగానికి వైఎస్సార్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని కిలివేటి తెలిపారు. రైతుల సాగు భారాన్ని తగ్గించేందుకు ఉచిత విద్యుత్ వంటి నిర్ణయాలు తీసుకుని వ్యవసాయ రంగానికి అండగా నిలిచారని అన్నారు. రైతు కుటుంబం బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని భావించి రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే విధంగా ఆయన పాలన సాగిందన్నారు.

### విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన పాలన

పేదరికం కారణంగా ఏ విద్యార్థి ఉన్నత విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చారని కిలివేటి తెలిపారు. పేద విద్యార్థికి చదువే జీవితాన్ని మార్చే ఆయుధమనే ఆలోచనతో ఉన్నత విద్యకు అవకాశాలను విస్తరించారని అన్నారు. పేద కుటుంబాల పిల్లలు కూడా ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తును నిర్మించుకునే పరిస్థితులు కల్పించడంలో వైఎస్సార్ పాలన కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.

### పేదవాడి సొంతింటి కలకు అండ

పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వైఎస్సార్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని కిలివేటి అన్నారు. పేదవాడికి కేవలం ఆర్థిక సహాయం చేయడం కాకుండా.. "తనకంటూ ఒక ఇల్లు ఉండాలి.. గౌరవంగా జీవించాలి" అనే ఆలోచనతో సంక్షేమ కార్యక్రమాలను రూపొందించిన నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. అందుకే వైఎస్సార్ భౌతికంగా దూరమైనా ప్రజల హృదయాల్లో మాత్రం నేటికీ సజీవంగా ఉన్నారని అన్నారు. పదవులు, అధికారాలు శాశ్వతం కాదని.. ప్రజలకు చేసిన మేలు మాత్రమే శాశ్వతంగా నిలిచిపోతుందని వైఎస్సార్ తన పాలనతో నిరూపించారని పేర్కొన్నారు.

### ప్రజల జీవితాలను తాకిన సంక్షేమమే వైఎస్సార్ ప్రత్యేకత

వైఎస్సార్ పాలనలో అమలు చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాలను నేరుగా తాకాయని కిలివేటి సంజీవయ్య అన్నారు. రైతు నుంచి పేద విద్యార్థి వరకు, నిరుపేద కుటుంబం నుంచి అనారోగ్యంతో బాధపడే వ్యక్తి వరకు ప్రతి వర్గానికి ప్రభుత్వ అండ ఉండేలా ఆయన పాలన సాగించారని తెలిపారు. అందుకే వైఎస్సార్ మరణించి ఎన్నో సంవత్సరాలు గడిచినా ఆయన పేరును ప్రజలు ఇప్పటికీ ప్రేమతో, ఆప్యాయతతో స్మరించుకుంటున్నారని అన్నారు. ప్రజల కోసం పనిచేసిన నాయకుడికి ప్రజలే నిజమైన స్మారక చిహ్నాలని పేర్కొన్నారు.

### వైఎస్సార్ ఆశయాలను జగన్ ముందుకు తీసుకెళ్లారు

తండ్రి వైఎస్సార్ ప్రజా సంక్షేమ పాలనను ఆదర్శంగా తీసుకుని మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పరిపాలనలో అనేక మార్పులు తీసుకువచ్చారని కిలివేటి తెలిపారు. వైఎస్సార్ చూపిన సంక్షేమ బాటలోనే జగన్ కూడా పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, వివిధ వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేశారని అన్నారు. ప్రజల సంక్షేమమే వైఎస్సార్ కుటుంబ రాజకీయాలకు ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

### కూటమి ప్రభుత్వంపై కిలివేటి విమర్శలు

ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై కిలివేటి సంజీవయ్య తీవ్ర విమర్శలు చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణచివేయడం తప్ప కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రావెల్, ఇసుక, మట్టి, మద్యం అక్రమ దందాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని పక్కనపెట్టి 'రెడ్‌బుక్ రాజ్యాంగం' అమలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రతిపక్షంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తుంటే.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిపై, పార్టీపై, పార్టీ నాయకులపై విమర్శలు చేస్తూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం, ఎన్నికల హామీల అమలుపై వైసీపీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని కిలివేటి సంజీవయ్య స్పష్టం చేశారు.

### భారీగా పాల్గొన్న వైసీపీ శ్రేణులు

వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయుడుపేట ఏఎంసీ మాజీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, నాయుడుపేట పట్టణ అధ్యక్షుడు కలికి మాధవరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కామిరెడ్డి రాజారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మద్దాలి సోమశేఖర్‌రెడ్డి, ఓజిలి మండల అధ్యక్షుడు పాదర్తి హరినాథ్‌రెడ్డి, నాయుడుపేట మండల అధ్యక్షుడు ఒట్టూరు కిషోర్‌యాదవ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కటకం దీపిక, నాయుడుపేట ఎంపీపీ కొరుగొండ్ల ధనలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, లీగల్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు చదలవాడ కుమార్, సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటకం జయరామయ్య, మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీతో పాటు పలువురు నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ఇడుపులపాయలో ఘనంగా డాక్టర్ వైఎస్సార్ 17వ వర్ధంతి

- వైఎస్ షర్మిల, కాంగ్రెస్ శ్రేణుల నివాళి
- సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన వైఎస్ షర్మిల
- హాజరైన ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఎస్. ఇర్ఫాన్ భాషా

**కడప - సూర్య వాస్తవం :** ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి కాంగ్రెస్ నాయకులు, కుటుంబ సభ్యులు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దివంగత మహానేతను స్మరించుకున్నారు.

సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన వైఎస్ షర్మిల

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, పేదల పట్ల ఆయన చూపిన ఆదరణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచి ఉంటాయని పేర్కొన్నారు.



హాజరైన ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఎస్. ఇర్ఫాన్ భాషా

ఈ సంస్మరణ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎస్. ఇర్ఫాన్ భాషా పాల్గొని వైఎస్సార్ ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించారు. మహానేత వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని, ఆయన చూపిన బాటలోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు.

కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు, భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి ప్రభుత్వ ఉద్యోగ విరమణ పొందిన మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గుంత కల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం గుత్తి మున్సిపల్ కమిషనర్ సుదీర్ఘ కాలం పాటు ప్రభుత్వ సర్వీసులో సమర్థ వంతంగా సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా గుం తకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం వారిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం, శుభాకాంక్షలు పదవీ విరమణ చేసిన కమిషనర్‌కు ఎమ్మె ల్యే గుమ్మనూరు జయరాం శాలువ కప్పి పూల మాల వేసి ఘనంగా సన్మానించారు.ఆయ న శేష జీవితం ఆయురా రోగ్యాలు సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. సేవల కొనియాడడం గుత్తి పట్టణ అభివృద్ధికి ప్రజలకు స్థానికసం స్థల ద్వారా మెరుగైన సేవలు అందించడంలో కమిషనర్ కృషిని ఎమ్మెల్యే కొనియాడారు. మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు పారిశుధ్యం ఇతర మౌలిక వసతుల కల్పనలో చూపిన చొరవను అభినందించారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణం, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న నైరుతిరెడ్డి



**పామిడి - సూర్య వాస్తవం :** పామిడి మండలంలో వంకరాజుకాలువ గ్రామంలోని మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ కూతురు పుట్టినరోజు సందర్భంగా కేశఖండన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతిరెడ్డి పాల్గొని ఆపాపను ఆశీర్వదించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుంతకల్ నియోజక వర్గం మాజీ శాసనసభ్యులు, వైసిపి సమన్వయకర్త అయిన వెంకటరామిరెడ్డి కుటుంబం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎల్లప్పుడు అండగా చేయూతగా ఉంటామని, మంగళవారం గుంతకల్ పట్టణంలో మహానేత మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న మహా గొప్ప ర్యాలీతో వెళ్లి ఆయన విగ్రహానికి పాలాభిషేకం పుష్పాభిషేకం సమర్పించి ఆమండల నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేణులతో కోలాహలంగా ఘనంగా శ్రద్ధాంజలి ఘటించిన వెనువెంటనే వైసీపీ కార్యకర్త వీరాభిమాని అయిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ కూతురు కేశఖండనలో పాల్గొనవలసినదిగా ఆహ్వానించినందున వైసిపి కార్యకర్తలు పేదలంటే మాకు ఎంతో ప్రాణం అని హుటాహుటిన బయలుదేరి వచ్చానని, ఈ సాంప్రదాయం మా తాత మాజీ ఎమ్మెల్యే వై.భీమిరెడ్డి కాలంనుంచి వస్తున్న సాంప్రదాయం అన్నారు. ఈ కార్యక్రమంలో నైరుతిరెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహ, హుస్సేన్ పీరా, లక్ష్మన్న, భీమ, శ్రీను, రమేష్, రాజు, సురేష్, బీసీ సెల్ అధ్యక్షులు రంగనాయకులు, జయరామిరెడ్డి బషీద్, ఉంజా నాగేష్ యాదవ్, బెనకలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితాపై
## 3, 5 తేదీల్లో గ్రామసభలు...!

- ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల జాబితాపై అభ్యంతరాల పరిష్కారం
- 7న తుది ఓటర్ల జాబితా ప్రచురణ : ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్



**ఉరవకొండ - సూర్య వాస్తవం :** గ్రామ పంచాయతీలకు సంబంధించి ఇటీవల ప్రచురించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల జాబితాకు ఆమోదం పొందేందుకు మండలంలోని ఆయా గ్రామాల్లో ఈనెల 3, 5 తేదీల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) బి.వి.రవిప్రసాద్ తెలిపారు. ఇందుకోసం ప్రతి గ్రామ పంచాయతీకి ఒక మండల స్థాయి అధికారిని ప్రత్యేకంగా బాధ్యతగా నియమించినట్లు వెల్లడించారు. ఈనెల 3వ తేదీన ఆమిద్యాల, మోపిడి, లత్తవరం, లత్తవరం తండా, ఉరవకొండ, నింబగల్లు, నెరమెట్ల, చిన్నముష్టూరు, బూదగవి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 5వ తేదీన పెద్ద కౌకుంట్ల, రాకెట్ల, శేక్షానుపల్లి, వెలిగొండ, రాయంపల్లి, వ్యాసాపురం, పెద్దముష్టూరు, ఇంద్రావతి, రేణుమాకులపల్లి గ్రామాల్లో గ్రామసభలు జరుగు తాయని పేర్కొన్నారు.గ్రామ సభల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల వివరాలను ప్రజలకు వెల్లడించడంతో పాటు, గత నెల 26 నుంచి 28వ తేదీ వరకు స్వీకరించిన అభ్యంతరాలపై తీసుకున్న చర్యలు, వాటి పరిష్కార వివరాలను ప్రజలకు తెలియజేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. అనంతరం గ్రామసభల ద్వారా ఓటర్ల జాబితాకు ఆమోదం పొందే ప్రక్రియ చేపడతామని వివరించారు.అన్ని ప్రక్రియలు పూర్తిచేసిన అనంతరం తుది ఓటర్ల జాబితాను ఈనెల 7వ తేదీన ప్రచురించనున్నట్లు ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ వెల్లడించారు.

# వైఎస్సార్ ఘాట్ వద్ద ఘన నివాళులు...!

- ప్రజా సంక్షేమానికి వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయం
- వైఎస్సార్ ఆశయ సాధనకు కట్టుబడి ఉంటామని వెల్లడి
- వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, విజయమ్మతో కలిసి పుష్పాంజలి ఘటించిన తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి





**అనంతపురం - సూర్య వాస్తవం :** దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఇడుపుల పాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ఘన నివాళు లర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ విజయమ్మతో కలిసి రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వైఎస్సార్ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌తో తమకున్న అనుబంధాన్ని వారు స్మరించుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్సార్ అందించిన సేవలు, ప్రజా సంక్షేమం కోసం అమలు చేసిన పలు కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

# కూటమి ప్రభుత్వంపై ఉద్యోగుల ఉద్యమ బాట...!

- నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన.
- ఏపీజేఏసీ అమరావతి పిలుపుతో రెండో రోజూ ఆందోళన
- మున్సిపల్ కమిషనర్‌కు ఉద్యమ కార్యాచరణ పత్రం అందజేత
- దశలవారీ ఉద్యమానికి ఏపీజేఏసీ కార్యాచరణ : ఆర్ దివాకర్ బాబు



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం :** ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అనంతపురం



నగరంలోని జడ్పీ కార్యాలయం, ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపల్ కార్యాలయాలకు చెందిన ఉద్యోగులు రెండో రోజు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. విధులకు ఎలాంటి ఆటంకం కలగకుండా సాధారణ కార్యకలాపాలను కొనసాగిస్తూనే ఆందోళన చేపట్టారు. నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగులు తమ సమస్యలపై ఐక్యతను చాటారు. ఈ సందర్భంగా జిల్లా ఏపీజేఏసీ అధ్యక్షుడు ఆర్. దివాకర్‌బాబు మున్సిపల్ కమిషనర్‌కు ఉద్యమ కార్యాచరణ పత్రాన్ని అందజేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏపీజేఏసీ ఆధ్వర్యంలో దశలవారీగా చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాలను ఆయన వివరించారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

## కుష్టు వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఉచితంగా ఎం.డి.టి మందులు..!

- 11 నుంచి 24 వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్
- కుష్టు వ్యాధితో అంగవైకల్యాన్ని నివారించవచ్చు: డాక్టర్ జయలక్ష్మి



**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం:** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఈ నెల 11వ తేదీ నుంచి 24వ తేదీ వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు జిల్లా కుష్టు, ఎయిడ్స్, టీబీ కార్యక్రమాల అధికారి డాక్టర్ బి. జయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణపై జిల్లాలోని వైద్య అధికారులతో ఆమె జూమ్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న అనుమానితులను గుర్తించి, వారిని సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి వైద్యుల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయించాలని సూచించారు.వ్యాధి నిర్ధారణ అయిన వారికి వెంటనే ఉచితంగా ఎం.డి.టి. మందులు అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని నియంత్రించడంతో పాటు కుష్టు వ్యాధి కారణంగా ఏర్పడే అంగ వైకల్యాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు.ఈ నెల 11 నుంచి 24వ తేదీ వరకు ప్రతిరోజూ తమ పరిధిలోని ప్రతి ఇంటిని వైద్య సిబ్బంది సందర్శించి కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించాలని ఆమె ఆదేశించారు. ఇందుకోసం క్షేత్రస్థాయి సిబ్బందికి వైద్యాధికారులు అవసరమైన శిక్షణ అందించి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో పారామెడికల్ అధికారి నాగన్న, ఆరోగ్య విద్యాధికారి గంగాధర్, డీపీఎంఓలు రామదాస్, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ చివరి నాటికి రీసర్వే పూర్తి చేయాలి

- జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



**బెలుగుప్ప - సూర్య వాస్తవం :** రీసర్వేను అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం బెలుగుప్ప మండల కేంద్రంలో రీసర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వేకు సంబంధించి ఆరో విడత పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. రీసర్వే పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం బెలుగుప్ప తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ మ్యుటేషన్లు, పీజీఆర్ఎస్ దరఖాస్తులు, వివిధ దస్త్రాల పరిష్కార ప్రక్రియను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, తహసీల్దార్ అనిల్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ గురుబ్రహ్మ, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఘన వ్యర్థాల నిర్వహణ

# నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి

**- బల్క్ వేస్ట్ జనరేటర్లందరూ నిబంధనలను పాటించేలా చర్యలు**

**- అక్టోబర్ 31 నాటికి ఆన్‌సైట్ ప్రాసెసింగ్ లక్ష్యం సాధించాలి: కలెక్టర్ నిశాంత్ కుమార్**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ రూల్స్--2026 అమలును పకడ్బందీగా పర్యవేక్షిం చేందుకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ప్రత్యేక సెల్ సమావేశాన్ని బుధవారం మదనపల్లె కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ నిర్వహించారు. సుప్రీంకోర్టు సివిల్ అప్పీల్ నెం.6174/2023లో ఇచ్చిన ఆదేశాల మేరకు ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా జిల్లా స్థాయిలో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సెల్‌కు జిల్లా కలెక్టర్ చైర్‌పర్సన్‌గా, జాయింట్ కలెక్టర్ వైస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తుండగా పోలీస్, రవాణా, పంచాయతీరాజ్, విద్య, మున్సిపల్ తదితర శాఖల అధికారులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ఘన వ్యర్థాల సేకరణ, విభజన, ప్రాసెసింగ్, డంపింగ్ తదితర అంశాలపై సమావేశంలో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ప్రతిరోజూ సుమారు 147.50 టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి, సేకరణ జరుగుతుండగా, ప్రస్తుతం 36.80 టన్నులు మాత్రమే ప్రాసెసింగ్ అవుతున్నాయని అధికారులు వివరించారు. మిగిలిన 110.70 టన్నుల వ్యర్థాలు డంప్‌సైట్‌కు తరలుతున్నట్లు తెలిపారు. డంప్‌సైట్‌కు తరలించే వ్యర్థాల పరిమాణాన్ని గణనీయంగా తగ్గిస్తూ, వ్యర్థాల శాస్త్రీయ ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**46 బల్క్ వేస్ట్ జనరేటర్ల గుర్తింపు**

సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2026 ప్రకారం రోజుకు 100 కిలోలు లేదా అంతకంటే ఎక్కువ ఘన వ్యర్థాలు ఉత్పత్తి చేసే సంస్థలు, 40,000 లీటర్లు లేదా అంతకంటే ఎక్కువ రోజువారీ నీటి వినియోగం కలిగిన సంస్థలు, 20,000 చదరపు మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ విస్తీర్ణం కలిగిన భవనాలు బల్క్ వేస్ట్ జనరేటర్లుగా పరిగణించబడతాయి. వీటిలో ఏ ఒక్క ప్రమాణాన్ని నెరవేర్చినా బి డబ్ల్యు జి పరిధిలోకి వస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు 46 బల్క్ వేస్ట్ జనరేటర్లను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఇంకా ఎవరైనా ఈ పరిధిలోకి వచ్చే సంస్థలు ఉంటే రీ-సర్వే ద్వారా గుర్తించి, సెంట్రలైజ్డ్ ఎస్ డబ్ల్యు ఎం పోర్టల్‌లో నమోదు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.

**అక్టోబర్ 31 నాటికి ఆన్‌సైట్ ప్రాసెసింగ్ పూర్తి చేయాలి**

బల్క్ వేస్ట్ జనరేటర్లు తమ సంస్థల్లోనే తడి వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెసింగ్ చేసేలా ఆన్‌సైట్ కంపోస్టింగ్/ప్రాసెసింగ్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను అక్టోబర్ 31 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలను పాటించకుండా ఆన్‌సైట్ ప్రాసెసింగ్ చేపట్టని బి డబ్ల్ జె లపై నిబంధనల మేరకు కఠినమైన ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు తీసుకోవాలని సూచించారు. సుప్రీంకోర్టు తాజా ఆదేశాల్లో నిబంధనల ఉల్లంఘన కొనసాగితే ప్రత్యేక సెల్ ఆదేశాల మేరకు నీరు, విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసే విధంగా చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు.

**నాలుగు రకాలుగా వ్యర్థాల విభజన**

సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2026 ప్రకారం ప్రతి ఇంటి నుంచి, సంస్థ నుంచి వ్యర్థాలను మూలస్థాయిలోనే తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు, స్పెషల్ కేర్ వ్యర్థాలు అనే నాలుగు రకాలుగా విభజించి అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ నాలుగు-స్ట్రీమ్ విభజన 2026 నిబంధనల్లో తప్పనిసరి చేశారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఐఈసీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. పీడీ డీఆర్డీఏ, పీడీ మెప్మా, పాఠశాల విద్య, ఉన్నత విద్యాశాఖల అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి రెండు రోజుల్లో సమర్పించాలని సూచించారు.

**ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రత కార్యక్రమాలు**

జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో ప్రతి వారం ఒక రోజు శ్రమదానం తరహాలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఎన్జీవోలు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఘన వ్యర్థాల సేకరణతో పాటు వాటిని శాస్త్రీయంగా ప్రాసెస్ చేయడం, డంపింగ్‌ను తగ్గించడం, ప్రజల్లో వ్యర్థాల విభజనపై అవగాహన కల్పించడం ద్వారా జిల్లాను పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జేసీ శివ నారాయణ శర్మ, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్, రవాణా, పంచాయతీరాజ్, విద్య, వైద్యం, డిఆర్డిఏ, మెప్మా, ఆర్డబ్ల్యూఎస్, జిఎస్టి, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ పోలీసులు అరెస్టు

**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం :** పోలీసులం అంటూ ఒంటరిగా కూర్చున్న యువత దగ్గర లేదా లవర్స్ దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న ముద్దాయిలు సాయినాథ్ రెడ్డి మరియు రవి కుమార్ రెడ్డి అను వ్యక్తులను బుధవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని రూరల్ ఎస్ఐ కె సి రాజు తెలిపారు. అరెస్టు అయిన వారి వద్ద నుంచి ఒక ఫైబర్ లాటి, 1000 నగదు, ఒక పల్సర్ మోటార్ సైకిల్స్ స్వాధీనం చేసుకొని కోర్ట్ కు హాజరపరచామని తెలిపారు. అదే విధంగా వీరి పైన మరో కేసు నవీన్ కుమార్ అనే వ్యక్తి దగ్గర ఒక ఐఫోన్ను పోలీసులమంటూ వారిని బెదిరించి 1,35,000 గల సెల్ ఫోన్లు బెదిరించి తీసుకోవడం జరిగిందని ఆ కేసును నమోదు చేసి కోర్టులో మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా పై ముద్దాయిలకి 14 రోజుల రిమాండ్ విధించడం జరిగిందని పేర్కొన్నారు. వీరిద్దరి దగ్గర నుంచి ఒక ఫైబర్ లాంటిని రూ.1000 నగదును ఒక పల్సర్ మోటార్ సైకిల్ ను మరియు ఒక 135000 విలువచేసే ఒక ఐఫోన్ని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.






- కదిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులదే పైచేయి..
- రికార్డులు తారుమారైతే బాధ్యులు ఎవరు..?
- ప్రభుత్వ ఉద్యోగుల కంటే ముందే కార్యాలయంలో ప్రత్యక్షం..
- సాయంత్రం 6 గంటల వరకు కార్యాలయంలోనే మకాం..!!
- ప్రైవేటు వ్యక్తులకు మేము జీతాలు ఇవ్వడం లేదంటున్న సబ్ రిజిస్ట్రార్..

# వీరికి ఏం అధికారం ఉంది..?

**శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం :**

శ్రీ సత్య సాయి జిల్లా కదిరి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అసలు ఎవరి అనుమతితో ఈ ప్రైవేటు వ్యక్తులు ఇక్కడ పనిచేస్తున్నారు. జీతభత్యాలు లేకుండా తాము పనిచేస్తున్నామని ప్రైవేట్ వ్యక్తులు చెబుతున్నప్పటికీ వీరి రోజువారి ఆదాయంపై ఒక్క సారి ఆరా తీస్తే కళ్ళు బైర్లు కమ్ముతాయి. సాధారణంగా ఎవరైనా కానీ ఒకచోట పని చేయాలంటే ఉచితంగా ఎవరు చేయరు అలాంటిది ఇక్కడ మాత్రం కార్యాలయంలో పనిచేస్తున్న ప్రైవేటు వ్యక్తులు మాత్రం అనధికారికంగా ప్రజల నుంచి వచ్చే డబ్బులను తీసుకొని వెళ్తున్నారు. తాము ఇక్కడ ఉచిత సేవలు చేస్తున్నామని ప్రైవేటు వ్యక్తులు చెబుతున్న విషయాన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయ ఉద్యోగులు కూడా సమర్థిస్తున్నారు తాము వారికి ఒక రూపాయి కూడా ఇవ్వడం లేదని చాలా కాలం నుంచి ఇక్కడే ఉన్నారు కాబట్టి ఎప్పటికైనా ప్రభుత్వం తమను రెగ్యులర్ చేస్తుందేమో అని ఆలోచనతో ఇక్కడ పనిచేస్తున్నారని అధికారులు వారికి వత్తాసు పలకడం వీరి అవినీతికి ఇంకా కాస్త ఆజ్యం పోసినట్లు అయింది. ప్రభుత్వం నుంచి ఎటువంటి నియామకం కానీ అధికారుల నుంచి ఎటువంటి అధికారిక అనుమతులు కానీ లేకుండా ప్రైవేట్ వ్యక్తులు గత కొన్ని సంవత్సరాలుగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పాతుకుపోయి తమదేపై చేయి అన్నట్టు వ్యవహరిస్తున్నారు. అనధికారిక సిబ్బంది కొన్ని సంవత్సరాలుగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తిష్ట వేయడంతో ఇక్కడ జరిగే ప్రతి వ్యవహారం వారికి వెన్నతో పెట్టిన విద్య దీంతో బదిలీలపై వచ్చిన అధికారులను కూడా వారు మభ్యపెట్టి తమ పెత్తనం చెలాయిస్తున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అనధికారికంగా పని చేస్తున్న వారిలో కూడా ఒక వ్యక్తి కీలకంగా వ్యవహరిస్తూ ప్రతిరోజు రిజిస్ట్రేషన్ అయ్యే పత్రాలకు సంబంధించిన రోజువారి మామూళ్లను డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయంలోకి వెళ్లి ఆ వ్యక్తికి ముట్ట చెప్పాల్సిందే. ఉదయం 10 గంటల కంటే ముందే కార్యాలయంలోకి వచ్చి సాయంత్రం 6 గంటల వరకు ప్రైవేట్ వ్యక్తులు మాత్రం కార్యాలయానికి బయట తాళాలు వేసి లోపల అనాధికారిక కార్యకలాపాలను కొనసాగిస్తూ ఉంటారు. ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం ఐదు గంటలకు తమ విధులను ముగించుకొని వెళ్లినప్పటికీ ప్రైవేట్ వ్యక్తులకు మాత్రం సబ్ రిజిస్టర్ కార్యాలయం పైన ఎక్కడ లేని అభిమానం పుట్టుకొస్తోంది. విలువైన రికార్డులను ప్రైవేట్ వ్యక్తులు రికార్డ్ గదిలోకి వెళ్లి బయటకు తెస్తుంటే అవి ఒకవేళ తారుమారు అయితే వాటికి ఎవరు బాధ్యత వహిస్తారనే సందేహం అందరిలోనూ వ్యక్తమవుతోంది. గత కొన్ని నెలల క్రితం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కదిరి ప్రాంత పర్యటనల భాగంగా కదిరి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సమయంలో కార్యాలయంలో అనధికారికంగా పనిచేస్తున్న వారు గోడదూకి బయటకు పారిపోయిన సన్నివేశాలు కూడా ఉన్నాయి.

అయితే కార్యాలయంలో పని చేస్తున్న ప్రైవేట్ వ్యక్తులకు తాము వేతనాలు ఇవ్వడంలేదని సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారులు చెప్పడం కొసమెరుపు. ఈ విషయంపై సబ్ రిజిస్టర్ హరి కుమార్ ను వివరణ కోరగా వారు ముందునుంచి కార్యాలయంలో పనిచేస్తున్నారని కొత్తగా ఏం రాలేదని తాము జీతాలు కూడా వారికి ఇవ్వమని సమాధానం చెప్పారు.

## కేంద్ర ప్రాయోజిత పథకాల అమలులో

# వేగం, పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత

**- ప్రజా సమస్యల పరిష్కారానికి శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలి**

**- దిశా సమావేశంలో ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి, కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాలు**



**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కేంద్ర ప్రాయోజిత పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి, వాటి ప్రయోజనాలను అర్హులైన ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని రాజంపేట పార్లమెంటు సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశా) చైర్మన్ పి.వి. మిథున్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం మదనపల్లె కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో దిశా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూకేంద్ర ప్రాయోజిత పథకాల అమలును మరింత మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం దిశా కమిటీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. శాఖల వారీగా పథకాల పురోగతిని సంక్షిప్తంగా, స్పష్టంగా వివరించాలని, ప్రజా ప్రతినిధులు లేవనెత్తే సమస్యలకు అధికారులు సూటిగా సమాధానాలు ఇవ్వాలని సూచించారు. ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి మాట్లాడుతూ మదనపల్లె జిల్లా కేంద్రంలో తొలిసారిగా దిశా సమావేశం నిర్వహించడం సంతోషకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, నిధుల సమీకరణ, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు గరిష్ట ప్రయోజనం కల్పించడమే సమావేశం ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో నిర్మాణాత్మక చర్చలు జరిపి ప్రజలకు ప్రయోజనం చేకూరే నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

**ఉపాధి హామీ పనిదినాలను పెంచాలి**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుపై సమీక్షిస్తూ, గత ఆర్థిక సంవత్సరాలతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరంలో పనిదినాలు తగ్గడానికి గల కారణాలను సమగ్రంగా పరిశీలించి, ఉపాధి హామీ పని దినాలను పెంచే విధంగా తగిన కార్యాచరణ నివేదిక అందించాలని అధికారులను ఎంపీ సూచించారు.

జనాభా పెరుగుతున్న నేపథ్యంలో పనిదినాలు తగ్గడానికి కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల్లో మార్పుల కారణంగా తగ్గుదల ఉంటే ఆ వివరాలను స్పష్టంగా నమోదు చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. జాబ్‌కార్డులు కలిగిన అర్హులైన కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ వర్గాల లబ్ధిదారుల ఎంపికపై వస్తున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో నిబంధనలు, అర్హతలను తప్పనిసరిగా పాటించి పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో పశుపోషణపై ఆధారపడుతున్న కుటుంబాలకు అందిస్తున్న పశుదాణా నాణ్యత, పంపిణీ, లబ్ధిదారుల ఎంపికపై వచ్చిన ఫిర్యాదులను కూడా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సూచించిన విధంగా తగిన కార్యాచరణతో మరింత మెరుగైన ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

**కరువు నేపథ్యంలో తాగునీరు, సాగునీరు, పశువులకు దాణాకు ప్రాధాన్యత**

జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యా ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు, పశువులకు దాణా, నీటి కొరత లేకుండా అధికారులు సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టాలని ఎంపీ మిథున్ రెడ్డి సూచించారు.

తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట నీటి సరఫరాను పెంచాలని, ఎంపీ ల్యాడ్స్ నిధులను తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని తెలిపారు. పశువులకు మేత, నీటి కొరత ఏర్పడకుండా అవసరమైన దాణాను అందుబాటులో ఉంచడంతో పాటు పశువులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జల్‌జీవన్ మిషన్ పనులను వేగవంతం చేసి పెండింగ్‌లో ఉన్న తాగునీటి పనులు, బిల్లులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. అత్యవసర తాగునీటి పనులకు అనుమతులు, సాంకేతిక పరిశీలనలు, నిధుల విడుదల వంటి ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు.

**ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు**

ప్రజా ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చే భూసేకరణ, బిల్లుల చెల్లింపులు, కొత్త అనుమతులు, సీఎస్ఆర్ నిధులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలను అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. కొన్ని సమస్యలకు పరిపాలనా పరంగా ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలను అన్వేషించాలని, అవసరమైన చోట వినూత్న విధానాలను అవలంబించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. శాఖల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, అవినీతి, అక్రమాలకు ఎలాంటి అవకాశం ఇవ్వకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిధుల దుర్వినియోగాన్ని ఏమాత్రం సహించేది లేదని, అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన--గ్రామీణ్, పట్టణ గృహ నిర్మాణ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ సూచించారు.

పట్టణ ప్రాంతాల్లో సొంత స్థలాలు కలిగిన అర్హులైన లబ్ధిదారులకు పీఎంఏవై--అర్బన్ 2.0 కింద ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో పీఎంఏవై--గ్రామీణ్ 2.0 కింద ప్రతిపాదించిన ఇళ్లకు అర్హత, స్థలాల వివరాలను త్వరగా పూర్తి చేసి మంజూరు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలు 9 నుంచి 12 నెలల్లో పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, నిర్మాణంలో జాప్యానికి గల కారణాలను గుర్తించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పీలేరు మండలంతో పాటు ఇతర ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న హౌసింగ్ ప్లాట్లను గుర్తించి ఆక్రమణలు, అనధికార లావాదేవీలకు అవకాశం లేకుండా పరిరక్షించాలని సూచించారు. రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుని నిజమైన అర్హులైన లబ్ధిదారులకు వాటిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన అప్రోచ్ రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు.

**వ్యవసాయం, ఉద్యాన శాఖలపై సమీక్ష**

జిల్లాలో టమాటా పంటపై అధికంగా ఆధారపడుతున్న రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని, మార్కెటింగ్, మద్దతు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు మరింత విస్తృతంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ సూచించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన తదితర పంటల బీమా పథకాలపై రైతుల్లో అవగాహన పెంచి, ఎక్కువ మంది రైతులు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కరువు పరిస్థితుల్లో రైతులకు పంట నష్టం నుంచి రక్షణ కల్పించేందుకు బీమా పథకాలలో రైతుల భాగస్వామ్యాన్ని పెంచడం ముఖ్యమన్నారు.

**ఎంపీ ల్యాడ్స్ పనుల్లో నాణ్యత, సమయపాలన తప్పనిసరి**

ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్లకు సంబంధించి వినియోగదారులపై అనధికారిక చర్యలను నిలిపివేయాలి



**దొరవారిసత్రం – సూర్య వాస్తవం:** సూళ్లూరుపేటలోని కీర్తి ఇంక్లవ్ నివాసులు/ఏపీఎస్ పీడీసీఎల్ అధికారులకు సమర్పించిన ఫిర్యాదు మేరకు, విద్యుత్ వినియోగదారుల అనుమతి లేకుండా వారి ఇళ్ల వద్ద ఉన్న స్మార్ట్ మీటర్లను మార్చేందుకు జరుగుతున్న చర్యలను వెంటనే నిలిపివేయాలని కోరారు. ప్రస్తుతం తమ అపార్ట్‌మెంట్లలో ఎలాంటి లోపాలు లేకుండా సక్రమంగా పనిచేస్తున్న డిజిటల్ మీటర్ల స్థానంలో, వినియోగదారుల సమ్మతి (కాన్సెంట్ ) తీసుకోకుండా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయడానికి ప్రయత్నించడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే మీటర్లు సక్రమంగా పనిచేస్తున్నప్పుడు వాటిని మార్చాల్సిన అవసరం ఏమిటో అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, సరైన స్పందన లభించలేదని వారు తెలిపారు. అంతేకాకుండా, విద్యుత్ చట్టం ప్రకారం ప్రస్తుతం పనిచేస్తున్న మీటర్లను మార్చడం వినియోగదారుల ఎంపిక (ఆప్షన్ ) మాత్రమేనని, అది తప్పనిసరి (మండటరీ ) కాదని పేర్కొన్నారు.అందువల్ల వినియోగదారులపై ఎలాంటి ఒత్తిడి తీసుకురాకుండా,వారి స్పష్టమైన సమ్మతి లేకుండా మీటర్లను మార్చే చర్యలను నిలిపివేయాలని, ఈ అంశంపై ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని వినియోగదారుల హక్కులను పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సుధాకర్,డి సుధాకర్, పరంధామయ్య,శ్రీరామ్ కుమార్,మైంటెనెన్సు సూపర్వైజర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**దొరవారిసత్రం –సూర్య వాస్తవం :** నాయుడుపేట మండలం,పుదూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.?తనిఖీలో భాగంగా ఆయన పాఠశాల ఆవరణను పరిశీలించి పలు సూచనలు చేశారు. పాఠశాల ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులను, సిబ్బందిని ఆదేశించారు. పాఠశాల ఆవరణలోకి కుక్కలు,ఇతర జంతువులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.?ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్ పాఠశాల అవసరాల నిమిత్తం టైల్స్ (టైల్స్ ) మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు.ఇందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డిఓ దేవేందర్ రెడ్డి,నాయుడుపేట తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ, కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్లకు సన్మానం



**దొరవారిసత్రం – సూర్య వాస్తవం:** సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌లను నాయుడుపేట పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.బుధవారం పట్టణం లోని ఏఎల్ సీ ఎమ్ హైస్కూల్ ఆటస్థలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, కలెక్టర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌లకు తెలుగుదేశం పార్టీ నాయకులు కాపులు చక్రపాణి, బల్లి ముత్యాలయ్యలు శాలువాలు కప్పి, సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు.

## జోరుగా నకిలీ సిగరెట్లు అందుబాటులోకి...

**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం**



దాదాపుగా అన్ని దుకాణాలలో దొరుకుతున్న నకిలీ సిగరెట్స్ ఓవైపు సినిమా థియేటర్లలో,టీవీ చానళ్లలో ధూమపానం మద్యపానం ఆరోగ్యానికి హానికరం అంటూ సమాచారాలు. ఐ ఎస్ ఐ బార్కోడ్ ఉన్న అధికారులు సైతం కనిపెట్టిన విధంగా నకిలీ సిగరెట్లను తయారుచేసి యదేచ్ఛగా చలామణి అవుతున్నారు. ఇకనైనా నకిలీ సిగరెట్ల తయారీ కేంద్రాలపై అధికారులు దాడులు చేసి, వారి గుట్టురట్టు విప్పి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న ధూమపాన ప్రియులు కోరుతున్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**- మంత్రి సత్య కుమార్ యాదవ్**





**దొరవారిసత్రం- సూర్య వాస్తవం:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకొని సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు, ప్రతి కుటుంబం ప్రతి గ్రామం ప్రతి వర్గానికి చేరువ చేసేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఆంధ్ర రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు, దక్షిణ భారత్ ఇన్చార్జి సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆయన బుధవారం తమిళనాడులోని తిరుచ్చి సమయపురం ఎమరాల్డ్ ప్యాలెస్‌లో నిర్వహించిన బీజేపీ స్టేట్- లెవెల్ వర్క్‌షాప్ --సేవ సంకల్పం అభియాన్ 2026లో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సేవ సంకల్పం అభియాన్ లో భాగంగా చేపట్టనున్న 13 విభిన్న సేవా కార్యక్రమాలపై రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలతో సమగ్రంగా చర్చించారు.సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు,క్షేత్రస్థాయిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా కార్యాచరణ రూపొందించుకోవడంపై దిశానిర్దేశం చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు,సేవా కార్యక్రమాలను ప్రతి కుటుంబం,ప్రతి గ్రామం,ప్రతి వర్గానికి చేరువ చేసేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.

## ఎల్-నినో ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్
- రైతుల సంక్షేమానికి, ఆధునిక వ్యవసాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



**దొరవారిసత్రం –సూర్య వాస్తవం:** ఎల్-నినో ప్రభావంతో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు వర్షాలు తగ్గే అవకాశం ఉన్నందున పంట ఎంపిక విషయంలో వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం నాయుడుపేట లోని ఏ ఎల్ సీ ఎమ్ హైస్కూల్ గ్రౌండ్ లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అగ్రి ఎక్స్పో కిసాన్ మేళా-2026ను జిల్లా కలెక్టర్ ప్రారంభించి వ్యవసాయ మరియు అనుబంధ శాఖల విజ్ఞాన ప్రదర్శన స్టాల్స్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాదరావు,ఏడి అగ్రికల్చర్ నాగార్జున,ఏపి సిఎన్ఎఫ్ షణ్ముగం,సూళ్లూరుపేట ఆర్డిఓ దేవేందర్ రెడ్డి, నాయుడుపేట తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, శాస్త్రవేత్తలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణంగా 32,000 హెక్టార్లలో సాగు జరుగు తుండగా కండలేరు నీటి లభ్యత,బోరు బావుల్లో పుష్కలంగా నీరు ఉండటంతో ఈ ఏడాది సుమారు 52,000 హెక్టార్లలో సాగు చేపట్టమన్నారు.కాగా ఈ ఏడాది వర్షపాతం 32 శాతం తగ్గిన నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎల్-నినో ప్రభావంతో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు వర్షాలు తగ్గే అవకాశం ఉన్నందున,కచ్చితమైన నీటి పారుదల సౌకర్యం లేని సూళ్లూరుపేట,నాయుడుపేట ప్రాంతాల రైతులు తొందరపడి వరి సాగు చేపట్టవద్దని కోరారు.తెలుగుగంగా కెనాల్ పరిధిలో ప్రస్తుతం 10 నుండి 12 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నందున,రాష్ట్రంలో నీటి లభ్యత తక్కువగా ఉందనే విషయాన్ని రైతులందరూ గమనించాలని తెలిపారు.ఎల్-నినో పరిస్థితులను ముందుగానే ఊహించి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నాలుగు నెలల క్రితమే "జలధార-జలహారతి' కార్యక్రమాన్ని ప్రారంభిఒచామన్నారు .ప్రతి నీటి బొట్టునూ సంరక్షిం చుకునేలా అనుసంధాన కాలువలు, చెరువుల్లో పూడికతీత పనులను పూర్తి చేసి,నీరు వృథా కాకుండా చర్యలు చేపట్టమన్నారు. వర్షపాతం సరిగా లేకపోవడం,రానున్న 2-3 నెలల్లో కూడా వర్షాలు పడే అవకాశాలు తక్కువగా ఉండటంతో రైతులు తమ ప్రాంతంలోని నీటి లభ్యత,చెరువుల్లో ఉన్న నీటి మట్టాన్ని బట్టి పంటలు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తక్కువ నీటితో మెరుగైన దిగుబడి సాధించేందుకు,భూసారాన్ని పెంచే పీఎండిఎస్ విత్తన గుళికల పంపిణీని ప్రారంభించామన్నారు.ఈ విధానం భూసారాన్ని పెంచడంతో పాటు అదనపు ఆదాయానికి దోహద పడుతుందని పేర్కొన్నారు,

అదేవిధంగా రూ.500-1,000కే లభించే సోలార్ లైట్ ట్రాప్స్ వినియోగంతో పురుగుల ఉధృతిని తగ్గించి, రసాయన పిచికారీ ఖర్చులను తగ్గించుకోవచ్చని సూచించారు. రైతులందరూ ప్రదర్శన స్టాళ్లను సందర్శించి,ప్రత్యామ్నాయ సాగు విధానాలు, డ్రోన్లు,ఆధునిక వ్యవసాయ పరికరాలపై అవగాహన పెంచుకొని,తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి, ఆదాయం సాధించే ఆధునిక పద్ధతులను పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ ప్రధాన కార్యదర్శి అవధానం సుధీర్,నాయుడుపేట మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మ,తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి,పసల గంగా ప్రసాద్,మైలారి రాజశేఖర్,నాన బాల సుబ్బారావు నిత్యా కృష్ణారెడ్డి, పోట్లపూడి రాజేష్,వినుకొండ ధనంజయ, పలుకూరు ముత్యాలయ్య,పెళ్ళకూరు గోపాలకృష్ణ,పసల సురేష్,కార్న రమణయ్య,కాపులూరు చక్రపాణి,బల్లి ముత్యాలయ్య, ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు,వాకిలి వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.




## వినాయక చవితి వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- చర్చిలు, మసీదులు, ప్రార్థనా మందిరాల సమీపంలో విగ్రహాల ఏర్పాటుకు దూరంగా ఉండాలి
- డీజేలు,రికార్డింగ్ డ్యాన్సులు, మద్యం తాగి హల్‌చల్ చేస్తే ఉపేక్షించేది లేదు...
- డీఎస్పీ చెంచుబాబు వెల్లడి



**దొరవారిసత్రం –సూర్య వాస్తవం:** వినాయక చవితి పండుగను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని నాయుడుపేట డీఎస్పీ జి.చెంచుబాబు సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవ కమిటీలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,పోలీసుల అనుమతులు లేకుండా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే ప్రాంతాలను ముందుగానే పరిశీలించి,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు.ముఖ్యంగా చర్చిలు, మసీదులు, ఇతర ప్రార్థనా మందిరాల సమీపంలో విగ్రహాలను ఏర్పాటు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే పరిస్థితులు ఏర్పడకుండా ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని, ఇతర మతాల మనోభావాలను గౌరవించాలని కోరారు. "అనుమతులు తప్పనిసరి":-వినాయక మండపాల ఏర్పాటుకు సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు తీసుకోవాలని డీఎస్పీ సూచించారు. మండపాల వద్ద విద్యుత్ భద్రత,అగ్నిప్రమాద నివారణ చర్యలు,రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసుల సూచించిన మార్గాల్లోనే కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. "డీజేలు,అధిక శబ్దానికి నో":-వినాయక చవితి పేరుతో డీజే బాక్సులు ఏర్పాటు చేసి అధిక శబ్దంతో పాటలు వినిపించడం,ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా రాత్రి వేళల్లో శబ్దాలు చేయడం వంటివి చేయరాదని డీఎస్పీ హెచ్చరించారు.అనుమతులు లేకుండా డీజేలు,సౌండ్ సిస్టమ్స్ వినియోగిస్తే వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**"రికార్డింగ్ డ్యాన్సులు నిర్వహిస్తే చర్యలు"**

వినాయక ఉత్సవాల సందర్భంగా రికార్డింగ్ డ్యాన్సులు వంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు అనుమతి లేదని తెలిపారు.పండుగను భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించాలి తప్ప అసభ్యకరమైన లేదా ఇతరులకు ఇబ్బంది కలిగించే కార్యక్రమాలకు వేదికగా మార్చరాదన్నారు. "మద్యం సేవించి వీధుల్లో హల్‌చల్ చేస్తే కఠిన చర్యలు":-యువత మద్యం సేవించి రోడ్లపై హల్‌చల్ చేయడం,వాహనాలతో ప్రమాదకరంగా తిరగడం, ఇతరులతో గొడవలకు దిగడం వంటి చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని డీఎస్పీ చెంచుబాబు హెచ్చరించారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. "శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి":-వినాయక చవితి సందర్భంగా ఎలాంటి చిన్న సంఘటన కూడా పెద్ద సమస్యగా మారకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని డీఎస్పీ కోరారు.ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులతో సమన్వయం చేసుకుని కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినా,ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.పండుగ అనేది అందరూ ఆనందంగా జరుపుకునే వేడుక అని,ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డీఎస్పీ చెంచుబాబు పేర్కొన్నారు. పోలీసుల సూచనలు, ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ వినాయక చవితిని ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.



# శింబు సరసన ఛాన్స్?

కోలీవుడ్ స్టార్ హీరో శింబు ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. స్టార్ డైరెక్టర్ వెట్రిమారన్ (ఘ్ఖతీ ఱఅతీవఖిశీతీ ఎవ్‌తీఱఅఝ్ఖుతీఖుఅ) దర్శకత్వంలో ఆయన నటిస్తున్న 'అరసన్' పనులు ఇప్పుడు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ భారీ యాక్షన్ డ్రామాలో శింబుతోపాటు ప్రియాంక మోహన్, ఆండ్రియా జెర్మియా, సముద్రఖని, విజయ్ సేతుపతి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని ఈ ఏడాది దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా పూర్తి కాకముందే శింబు తన తదుపరి ప్రాజెక్టును కూడా లైన్‌లో పెట్టేశారు. 'ఓ మై కడవులే', 'డ్రాగన్' చిత్రాల దర్శకుడు అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో ఒక సినిమా రాబోతోంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని, వచ్చే ఏడాది ఆరంభంలో ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందని సమాచారం. ఇదిలావుండగా, ఈ ప్రాజెక్టుకు సంబంధించి తాజాగా ఒక ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. ఈ సినిమాలో శింబు సరసన హీరోయిన్‌గా టాలీవుడ్ యంగ్ బ్యూటీ మానస వారణాసి నటించబోతోందనేదే ఆ వార్తల సారాంశం. అంతేకాకుండా ఈ చిత్రంలో రియా శింబు కూడా ఒక కీలక పాత్రలో అలరించనున్నారట. మానస వారణాసి ఇటీవలే 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్రంలో ప్రేక్షకుల ముందుకు రాగా, మంచి ఆదరణ దక్కింది. మరి తాజా చిత్రంలో ఆమె కథానాయికగా ఎంపికైందనేది ఎంతవరకు నిజమనేది అధికారిక ప్రకటన వచ్చేదాకా ఆగాల్సిందే.

# 'రోమాంచకం' విశేషాలు చెప్పిన సుమంత్ ప్రభాస్.. క్యూట్ స్టోరీ



'మేమ్ ఫేమస్' చిత్రంతో యువతలో మంచి క్రేజ్ సంపాదించుకున్న నటుడు సుమంత్ ప్రభాస్, ఇప్పుడు 'రోమాంచకం' అనే సరికొత్త చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పకుడిగా, ఆయన సోదరుడు ప్రణయ్ రెడ్డి వంగా భద్రకాళి పిక్చర్స్ పతాకంపై నిర్మించిన ఈ చిత్రానికి వేణుగోపాల్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. అనంతిక సనిల్‌కుమార్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ రేపు (సెప్టెంబర్ 3) ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో సుమంత్ ప్రభాస్ చిత్ర విశేషాలను పంచుకున్నాడు. రోమాంచకం సినిమా తన కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమని సుమంత్ తెలిపాడు. తన పాత్ర కోసం దర్శకుడు వేణుగోపాల్ రెడ్డితో కలిసి దాదాపు ఆరు నెలల పాటు కసరత్తు చేశానని వెల్లడించాడు. "ఇంజనీరింగ్ పూర్తి చేసి స్టార్టప్ కంపెనీ పెట్టాలనుకునే అమాయకమైన, క్యూట్ యువకుడి పాత్ర నాది.

ఆ పాత్రలో సహజంగా కనిపించడానికి చాలా హోంవర్క్ చేశాం. కొన్ని సన్నివేశాల కోసం నెలల తరబడి ప్రాక్టీస్ చేశాక, నా నటనలో ఎంతో మెరుగుదల కనిపించింది" అని సుమంత్ వివరించాడు. ఓ అవార్డు ఫంక్షన్‌లో సందీప్ రెడ్డి వంగా తనను కలిసి ఓ 'క్యూట్ స్టోరీ' ఉందని చెప్పారని, ఆ తర్వాత దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రెండున్నర గంటల పాటు కథ వినిపించగా తాను ఎంతో ఆస్వాదించానని గుర్తు చేసుకున్నాడు. పైకి గంభీరంగా కనిపించినా సందీప్, ప్రణయ్ రెడ్డి చాలా మంచి వారని పేర్కొన్నాడు. ఇండస్ట్రీ నుంచి ప్రముఖుల మద్దతు లభించడంపై సుమంత్ సంతోషం వ్యక్తం చేశాడు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌ను కలవడం తన జీవితంలో మర్చిపోలేని సంతోషకరమైన క్షణమని అన్నాడు. తమను ప్రభాస్ ఎంతో ఆప్యాయంగా పలకరించారని, ఆయన చూపిన అభిమానం తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసిందని తెలిపాడు. అలాగే, ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు విజయ్ దేవరకొండ రావడం, తన గురించి పాజిటివ్‌గా మాట్లాడటం ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చిందని, విజయ్ తనకు స్ఫూర్తి అని చెప్పాడు. సినిమా ఫస్ట్ కాపీ చూశాక సందీప్ రెడ్డి వంగా తన నటనను మెచ్చుకోవడం ఆత్మవిశ్వాసాన్ని పెంచిందన్నాడు. రొమాన్స్, హ్యూమర్, థ్రిల్ అంశాలతో హైదరాబాద్ నేపథ్యంలో సాగే ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందని సుమంత్ ధీమా వ్యక్తం చేశాడు. "ఆరు సంవత్సరాల పిల్లల నుంచి అరవై ఏళ్ల పెద్దల వరకు కుటుంబంతో, స్నేహితులతో కలిసి చూడదగ్గ సినిమా ఇది. ప్రతి సన్నివేశం నవ్విస్తుంది, ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని పంచుతుంది. సినిమా చూశాక 'రోమాంచకం' అనే పదం అందరి నోళ్లలో నానుతుంది" అని అన్నాడు. సంగీత దర్శకుడు వాసుకి వైభవ్ అద్భుతమైన పాటలు ఇచ్చారని, అందులో 'రాధారమణ' గీతం తనకెంతో ఇష్టమని తెలిపాడు. తన తదుపరి చిత్రం 'రాజు వెడ్స్ రాంబై' దర్శకుడు సాయిలుతో ఏషియన్ బ్యానర్‌లో ఉంటుందని, ఈ నెలలోనే షూటింగ్ ప్రారంభం కానుందని సుమంత్ తన భవిష్యత్ ప్రణాళికలను వెల్లడించాడు.



# రోహిత్ అనుభవం, కోహ్లీ దూకుడు..

## - 2027 ప్రపంచకప్‌లో భారత జట్టుకు అవే బలం: జాంటీ రోడ్స్




భారత క్రికెట్ జట్టులో సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ప్రాముఖ్యతను దక్షిణాఫ్రికా మాజీ క్రికెట్ దిగ్గజం జాంటీ రోడ్స్ నొక్కిచెప్పాడు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టును సిద్ధం చేస్తున్న తరుణంలో రోహిత్ శర్మ అపారమైన అనుభవం టీమిండియాకు ఒక భారీ ఆస్తి అని అభిప్రాయపడ్డాడు. అదే సమయంలో విరాట్ కోహ్లీలోని గెలుపు తపన, దూకుడును ఒకప్పటి ఆస్ట్రేలియా జట్టుతో పోల్చి ప్రశంసలు కురిపించాడు. జియోస్టార్‌తో మాట్లాడుతూ జాంటీ రోడ్స్ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. "2027 ప్రపంచకప్ కోసం భారత జట్టు ప్రణాళికలు రచిస్తున్నప్పుడు, రోహిత్ శర్మ లాంటి అనుభవజ్ఞుడైన ఆటగాడు జట్టులో ఉండటం అమూల్యమైనది. మనం తరచుగా ఆటగాళ్ల ప్రతిభ, వారి ప్రదర్శనల గురించే చర్చిస్తాం. కానీ, ప్రపంచకప్ లాంటి అత్యంత ఒత్తిడితో కూడిన టోర్నీల్లో మానసిక బలం అనేది చాలా కీలకం. ఈ విషయాన్ని సెలక్షన్‌లో అంతగా పట్టించుకోం" అని రోడ్స్ పేర్కొన్నాడు. తాను నాలుగు ప్రపంచకప్‌లు ఆడినా రెండు సెమీఫైనల్స్ దాటలేకపోయానని, ఆ టోర్నీల్లో ఒత్తిడి ఏ స్థాయిలో ఉంటుందో తనకు బాగా తెలుసని గుర్తుచేశాడు. ఇలాంటి పరిస్థితుల్లో రోహిత్ లాంటి ఆటగాడి అనుభవం జట్టుకు ఎంతో మేలు చేస్తుందని వివరించాడు. ఇప్పటివరకు 288 వన్డేల్లో 34 సెంచరీలు, 62 అర్ధ సెంచరీలతో దాదాపు 12 వేల పరుగులు చేసిన రోహిత్, 2019 ప్రపంచకప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రోహిత్ గురించి మాట్లాడుతూనే, జాంటీ రోడ్స్ విరాట్ కోహ్లీపై కూడా ప్రశంసల వర్షం కురిపించాడు.




కోహ్లీలోని గెలుపు కసిని, దూకుడును ఒకప్పటి ఆస్ట్రేలియా జట్టుతో పోల్చాడు. "ఒకప్పుడు ప్రపంచకప్‌లను ఆస్ట్రేలియా ఎలా శాసించిందో మనం చూశాం. గెలవాలనే వారి తపన, దూకుడు అమోఘం. సరిగ్గా అలాంటి గెలుపు ఆకలి విరాట్ కోహ్లీలో కనిపిస్తుంది. జట్టును గెలిపించాలనే సంకల్పం అతనిలో బలంగా ఉంటుంది" అని రోడ్స్ అన్నాడు. ప్రపంచంలోనే బెస్ట్ ఛేజర్‌గా, టీమిండియాకు అల్టిమేట్ ఫినిషర్‌గా కోహ్లీ నిలిచాడని కొనియాడాడు. "ఛేజింగ్‌లో కోహ్లీ స్థిరంగా రాణించడం, జట్టును విజయతీరాలకు చేర్చాలనే అతని పట్టుదలను తెలియజేస్తుంది. అతను పోటీని, పోరాటాన్ని ఇష్టపడతాడు. కెప్టెన్‌గా ఉన్నా లేకపోయినా, భారత్ గెలవాలనే అతని డ్రైవ్ మాత్రం మారదు" అని జాంటీ రోడ్స్ స్పష్టం చేశాడు. 314 వన్డేల్లో 54 సెంచరీలతో దాదాపు 15 వేల పరుగులు చేసిన కోహ్లీ గణాంకాలే అతని సత్తాను తెలియజేస్తాయని అన్నాడు.



## దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్..

# కెప్టెన్ ఇన్నింగ్స్‌తో గెలిపించిన తిలక్ వర్మ

దులీప్ ట్రోఫీ 2026/27 సీజన్‌లో సౌత్ జోన్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. నార్త్ జోన్‌తో జరిగిన సెమీ ఫైనల్లో కెప్టెన్ తిలక్ వర్మ అద్భుతమైన కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును ముందుండి నడిపించాడు. ఏడు వికెట్ల తేడాతో సునాయాస విజయాన్ని అందించి, టైటిల్ పోరుకు అర్హత సాధించేలా చేశాడు. సెప్టెంబర్ 6 నుంచి చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగే ఫైనల్లో ఇషాన్ కిషన్ నేతృత్వంలోని ఈస్ట్ జోన్‌తో సౌత్ జోన్ తలపడనుంది. మ్యాచ్ చివరి రోజు 181 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సౌత్ జోన్‌కు కెప్టెన్ తిలక్ వర్మ (79 బంతుల్లో 51 నాటౌట్) అండగా నిలిచాడు. మొదటి ఇన్నింగ్స్‌లో కీలకమైన సెంచరీ (116 నాటౌట్)తో జట్టును ఆదుకున్న తిలక్, రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే బాధ్యతాయుతమైన ఆటతీరును ప్రదర్శించాడు. రవిచంద్రన్ స్మరణ్ (32 నాటౌట్)తో కలిసి నాలుగో వికెట్‌కు అబేధ్యంగా 80 పరుగులు జోడించి జట్టు విజయాన్ని ఖాయం చేశాడు. అంతకుముందు నాలుగో రోజు ఆట ప్రారంభించిన నార్త్ జోన్ భారీ లక్ష్యాన్ని నిర్దేశించాలని భావించింది. అయితే, సౌత్ జోన్ పేసర్ ఎండీ నిధీశ్ వారి ప్రణాళికలను దెబ్బతీశాడు. వరుస విరామాల్లో వికెట్లు తీసి నార్త్ జోన్ పతనాన్ని శాసించాడు. చివరి మూడు వికెట్లను పడగొట్టి, ఇన్నింగ్స్‌లో మొత్తం 5 వికెట్లు (5/56) సాధించాడు. ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో అతనికి ఇది 10వ ఐదు వికెట్ల ప్రదర్శన. దీంతో నార్త్ జోన్ రెండో ఇన్నింగ్స్‌లో 297 పరుగులకు ఆలౌట్ అయింది. లక్ష్య ఛేదనలో సౌత్ జోన్‌కు ఓపెనర్ రికీ భుయ్ (42) దూకుడైన ఆరంభాన్ని ఇచ్చాడు. అయితే, లంచ్ విరామానికి ముందు, ఆ తర్వాత నార్త్ జోన్ స్పిన్నర్ అబిద్ ముస్తాక్ విజృంభించడంతో మ్యాచ్ కాస్త ఉత్కంఠగా మారింది. రికీ భుయ్‌ను గుర్నూర్ బ్రార్ ఔట్ చేయగా, షేక్ రషీద్, నారాయణ్ జగదీశన్ (43) వికెట్లను ముస్తాక్ పడగొట్టాడు. దీంతో సౌత్ జోన్ 102 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి ఒకింత కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట సమయంలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ తిలక్ వర్మ, గత రంజీ సీజన్ టాప్ స్కోరర్ అయిన స్మరణ్ తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలిస్తుండటంతో స్పిన్ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ, అవసరమైనప్పుడు వేగం పెంచుతూ జట్టును విజయ తీరాలకు చేర్చాడు.

## ఉపముఖ్యమంత్రి అనే పదవికి సరికొత్త

# గ్రామర్ బ్రాండ్ ఇమేజ్ పవన్ కళ్యాణ్

### -జనసేన నాయకుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో..
### ఘనంగాడిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**రాయచోటి-సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, 'ఉప ముఖ్యమంత్రి' అనే పదవికి సరికొత్త గ్లామర్, బ్రాండ్ ఇమేజ్‌ను తెచ్చిపెట్టిన సరికొత్త నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అనే చెప్పాలి అని రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గ నాయకుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. ఏపీ రాజకీయాల్లో ప్రవేశించి రికార్డ్ తిరగ రాసినన స్వర్గీయ నందమూరి తారక రామారావు తర్వాత ప్రజల్లోఅంతటి ఫాలోయింగ్ ఉన్న, ప్రజా హృదయాలను దోచుకున్న ఏకైకనాయకుడు కొణదల పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించి 'సూపర్-డూపర్' హిట్ కొట్టారని చెప్పారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జన సైనికుల తో కలిసి బుధవారం గొప్ప బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక సాయి థియేటర్ నుండి బస్టాండ్ సర్కిల్ వరకు సాగింది. అనంతరం స్థానిక ఎన్జీవో హోంలో జరిగిన పార్టీ శ్రేణుల సమావేశంలో ఆయన కేక్ కట్ చేసి ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఒక హోదాగా పరిమితం కాకుండా, ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించే సేవకుడిగా ఆయన తనదైన స్టైల్ లో



పాలనందిస్తున్నారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భం కావడం, ఆయన జన సేనానిగా సాధించిన విజయాలు, డిప్యూటీ సీఎంగా తీసు కుంటున్న పటిష్ట నిర్ణయాలను యావత్ రాష్ట్ర ప్రజలు ఎంతో ఉత్సాహంగా స్మరించుకుంటూ ఉన్నారు.సినిమా గ్లామర్ నుండి ప్రజానాయకుడిగా ఎదిగిన ఆయన ప్రస్థానం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు నిమ్మనపల్లి పవన్ కుమార్, దర్బార్ భాష, జయరాం, యహీయా భాష, రాఘవ, జిలాన్, నవీన్, అష్రఫ్,హబీబ్, సుహేల్, ఇలియాస్, మల్లీశ్వరి, రమ్య, జ్యోతి, లక్ష్మి తదితర వీరనారి మహిళలు పాల్గొన్నారు.

## ఖరీఫ్‌లో సాగు చేసిన ప్రతి పంటను

# తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలి

- పొలం కలిగి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ ఐడి పొందాలి
- ఏలినినో ప్రభావం పంటలపై పడకుండా,
బెట్ట నివారణ చర్యలు, తగు జాగ్రత్తలు పాటించాలి
- మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి



**ముద్దనూరు - సూర్య వాస్తవం :** మండలంలోని ఓబుళాపురం మరియు గంగాదేవిపల్లి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ఫార్మర్ ఐడి పొందాలి అన్నారు. పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి అన్నారు. పంట నమోదు కాకపోతే ఏ పథకాలు వర్తించవు అన్నారు. సెప్టెంబర్10 లోపు పంట నమోదు పూర్తి చేయాలి అని రైతు సేవా కేంద్ర సిబ్బందికి సూచించారు. గ్రామంలో రైతులకు ఎలినినో కర పత్రాలను అందించి ఎలినినో గురించి అవగాహన కల్పించారు. తదుపరి రైతులకు ఎలినినో పరిస్థితులు గురించి వివరించారు. బెట్ట నివారణ చర్యలు పాటించాలి అన్నారు. రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటను పరిశీలించి దిగుబడుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు అంజనమ్మ, గ్రామ రైతులు గుత్తి క్రిష్ణారెడ్డి, మోపూరి జగదేశ్వర రెడ్డి,రాజా రెడ్డి,రామ సుబ్బారెడ్డి,లక్ష్మీ నారాయణరెడ్డి,నరేంద్రారెడ్డి మరియు తదితర రైతులు పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణా

- మాండవ్యలో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయంటూ ప్రజల ఆరోపణలు
- సంబంధిత అధికారుల తర్వాతనే రాయచోటి తదితర ప్రాంతాలకు ఇసుక తరలింపు
- జిల్లా అధికారులు పట్టించుకోవాలంటూ నదీ పరివాహ ప్రాంతంలోని రైతులు, ప్రజలు ఆవేదన...



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** కడప జిల్లా వీరబల్లి మండలంలోని మాండవ్య నది చుట్టుపక్కల నుంచి ఇసుక రాయచోటి, అమలాపురం తదితర ప్రాంతాలకు అక్రమంగా తరలించి జాబులు నింపుకుంటు న్నారని దీంతో మాండవ్య నదిలో భూగర్భ జలాలు అడుగంటు పోయి సాగు నీటికే కాకుండా త్రాగునీటికి కూడా కరువే పరిస్థితిలో నెలకొంటున్నాయంటూ నదీ పరివాహ ప్రాంతం ప్రజలు ఆపోతున్నారు. కొన్ని రోజుల క్రితం ఇసుక అక్రమ రవాణాను ఆపిన సమనంత అధికారులు ప్రస్తుతం మిన్న కుండీ పోవడంతో రోజుకు



మండలం చుట్టుపక్కల నుంచి వందల ట్రిప్పుల ఇసుక రాయచోటి రామాపురం తదితర ప్రాంతాలకు చేరవేస్తూ 2,500 నుంచి 3000 రూపాయల వరకు సొమ్ము చేసుకుంటున్నారని చుట్టుపక్కల గల రైతులు ప్రజలు ఆబోతున్నారు. సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణా చూస్తూ ఉండండి పోవడంపై ఆంతర్య మేమిటంటే పలువురు ఆవేదన చెందుతున్నారు ఇప్పటికే మాండవ్య నదిలో భూగర్భ జరాలు అడుగంటిపోయి తాగునీటి సమస్య కొట్టుమిట్టాడుతోందని వారన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ తీసుకొని ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టు లేకుంటే కొన్ని రోజుల్లో తమకు త్రాగునీరు కూడా దొరికే పరిస్థితులు కాన రావడం లేదంటూ మాండవ్య నది చుట్టుపక్క ప్రజలు రైతులు వాపోతున్నారు.

# మహిళ పై లైంగిక వేధింపులు

- విద్యాశాఖ అధికారుల మౌనం ఎందుకు?
- ఉపాధ్యాయుడికి గ్రామస్తుల దేహశుద్ధి..
- అయినా అధికారుల్లో చలనం లేదా?
- ఎంఈఓ, డీఈఓ వెంటనే స్పందిం కఠిన చర్యలు తీసుకోవాలి
- పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం శెట్టిపల్లె గ్రామం దిగువ హరిజనవాడలోని పాఠశాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు కులశేఖర్ రెడ్డి ఒక మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనపై పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయచోటిలో బుధవారం మాట్లాడుతూ.. ఈ ఘటన పై ఆగ్రహించిన గ్రామస్తులు ఉపాధ్యాయుడిని బహిరంగంగా నిలదీసి దేహశుద్ధి చేసిన పరిస్థితి ఏర్పడిందని, ఇంతటి తీవ్ర ఘటన జరిగినా విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. మహిళల భద్రతకు హామీ ఇవ్వాల్సిన విద్యాశాఖలోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఎంఈఓ, డీఈఓ మౌనం వీడి చర్యలు తీసుకోవాలని సంబేపల్లి ఎంఈఓ, డీఈఓ, సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, తప్పు చేసినట్లు నిర్ధారణ అయితే కులశేఖర్ రెడ్డిపై కఠినమైన శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎం. అంకన్న డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారుల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలి. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు జిల్లా పట్టణ నాయకులు రాజేష్, కుమార్, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌వీ విద్యామందిర్ హైస్కూల్‌లో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** ఎస్‌వీ విద్యామందిర్ హైస్కూల్‌లో వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో భాగంగా సమర్థవంతమైన బహిరంగ ప్రసంగం, లక్ష్య నిర్దేశం, పఠన నైపుణ్యాలు, దస్తూరి నైపుణ్యాలు అంశాలపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీఐ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్ -- అన్నమయ్య జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అనిత హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలు, మంచి ప్రవర్తన, క్రమశిక్షణ పాటించాలని సూచించారు. ముఖ్యంగా చదువు పట్ల శ్రద్ధ, తల్లిదండ్రుల పట్ల ప్రేమ, ఉపాధ్యాయుల పట్ల గౌరవం కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆంగ్ల భాషలో సంభాషణా నైపుణ్యం, సాధారణ జ్ఞానం, క్రమశిక్షణ పెంపొం దించుకోవాలని అన్నారు. పాఠశాలలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ముఖ్యంగా స్పెల్ బీ, వక్తృత్వ పోటీలు, వ్యాసరచన, క్విజ్ వంటి పోటీలతో పాటు ఐఐటీ, మెడికల్, సైనిక్ స్కూల్, నవోదయ వంటి పోటీ పరీక్షల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశికళ, చిత్ర, రెడ్డప్ప రెడ్డి, రామాంజులు రెడ్డితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. "చదువుతో జ్ఞానం... విలువలతో వ్యక్తిత్వం... కృషితో విజయం" అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఎన్.హెచ్ అధికారులతో డీసీసీ మాజీ అధ్యక్షుడు సమావేశం

కడప - సూర్య వాస్తవం: ఉమ్మడి జిల్లా కడప-రాయచోటి, గువ్వల చెరువు ఘాటు లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయనే విషయం అందరికి తెలిసిందే.పరిష్కార మార్గం కొండకు టన్నెల్ సొరంగ మార్గం వేసే ప్రపోజల్ గురించి ఎన్ హెచ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్, డివిజనల్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి లతో బుధవారం అధికారులో మాట్లాడడం జరిగిందని మాజీ కడప డిసిసి అధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు. టన్నెల్ వేసే ప్రపోజల్ ఉందని ఫారెస్ట్ క్లియరెన్స్ రావాల్సి ఉందని ఈ విషయమై ప్రయత్నం చేస్తున్నామని ఈ ఈ, డిఈలు తెలియజేశారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఆరీఫుల్లా, సాథి హాత్ బడానా సభ్యులు ప్రొఫెసర్ కరిముల్లా , గౌస్ అహ్మద్ ఖాన్ లోక కలిసి కొండకు టన్నెల్ సొరంగం గురించి నజీర్ అహ్మద్ చర్చించినట్లు చెప్పారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9885404140 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad 9948461699 )

# దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు



**ఉరవకొండ - సూర్య వాస్తవం :** ఉరవకొండ నియోజకవర్గం బెలుగుప్ప మండలంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్ భౌతికంగా మనకు దూరమైనా కోట్లాది మంది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే మహానేతకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి వీరన్నతో పాటు బెలుగుప్ప మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వైఎస్సార్‌కు ఘన నివాళులు



అర్పించారు.

**సింగనమల నియోజకవర్గం మండల కేంద్రంలో...** దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ డా వైయస్ రాజశేఖర రెడ్డి గారి 17వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా కృష్ణా నది పవిత్ర జలాలను రామస్వామి గుడి నుంచి వైయస్సార్ విగ్రహం వరకు ర్యాలీగా తీసుకెళ్లి వైయస్సార్ విగ్రహానికి జలాభిషేకం చేశారు పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బెడ్లు పంపిణీ చేశారు. తరువాత వైఎస్ఆర్ విగ్రహం దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ..ఈ రోజు మనందరికీ ఎంతో బాధా కరమైన రోజు. ఒక పేద కుటుంబం ఆసుపత్రి బిల్లు చూసి భయపడకుండా వైద్యం పొందగలిగిందంటే అందులో వైఎస్సార్ సంక్షేమ దృక్పథం ఉంది. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



**గుత్తి ఆర్,యస్‌లో...**

గుత్తి పట్టణం పేద ప్రజల ఆశాజ్యో తి దివంగత నేత అపర భగీరథుడు డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డిఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వర్యులు 17వ వర్ధంతి రోజునీ పుర స్కరించుకొని గుంతకల్లు నియోజక వర్గం గుత్తి పట్టణంలో , గుత్తి ఆర్,యస్‌లో డా,వైయస్ రాజశే ఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాల వే సి ఘనంగా నివాళులర్పించిన గుత్తి వైసిపి నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ డాక్టర్ వై యస్సార్ పేద ప్రజల కోసం పాదయాత్ర చేసి పాదయాత్రలో ప్ర జల కష్టాలు వింటూ రాష్ట్రంలోని ఇ రిగేషన్ ప్రాజెక్టులు మరియు రైతు క ష్టాల పేదలకు విద్య ఆరోగ్యం పింఛ న్లు సరికొత్త ఆలోచనలతో పరిపా లించిన రాష్ట్రంలో నీరు పించినా అ పరధ భగీరథుడు మన వైయస్సార్ ని ఆయన సేవలను స్మరించు కోవ డం జరిగింది. ఈ కార్య క్రమంలో పా ల్గొన్న గుత్తి పట్టణ కన్వీనర్ గుత్తి ప ట్టణ మాజీ కన్వీనర్లు మాజీ జెడ్పి టి సి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు వై సిపి వైస్ ఎంపీపీ మాజీ ప్రజా ప్రతిని ధులు,రాష్ట్ర జిల్లా నియోజకవర్గ ప ట్టణం మండల అనుబంధ సంఘాల నాయకులు,మహిళా నాయకురా లు,టౌన్ మండల కమిటీ నాయకు లు బూత్ కమిటీ నాయకులు మరి యు వార్డు గ్రామ అధ్యక్షులు కమిటీ నాయకులు కార్యకర్తలు సోషల్ మీ డియా సైనికులు పాల్గొన్నారు.



**గుంతకల్ పట్టణంలో...** దివంగత నేత, కీర్తిశేషులు స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ సర్కిల్‌లోని వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి హంద్రీనీవా సుజల ప్రవంతి నీటితో అభిషేకం నిర్వహించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,"డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కేవలం ఒక నాయకుడు కాదు. పేదలు రైతులు విద్యార్థులు, మహిళలు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహానేత. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ, మండల, అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులర్పించారు.



**తనకల్లు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మబ్బు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో...** దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా కార్యకర్తలు నడుమ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళలర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్ మక్బూల్ ఆదేశాల మేరకు జోహార్ రాజశేఖర్ రెడ్డి అనే నిదానరాలతో ముక్త కంఠంతో పలికారు. ఈ కార్యక్రమంలో భక్తవత్సల రెడ్డి. వైయస్సార్సీపి మహిళా అధ్యక్షురాలు విజయమ్మ. బిఎస్ అబ్దుల్ కలాం. మాధవరెడ్డి. జెసిపి అలీ. బిఎస్ నిజం సూరి. భయ్యా రెడ్డి, శివరాం రెడ్డి. హరినాథ్ రెడ్డి. విశ్వనాథ్ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**పామిడిలో...** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వ వర్ధంతి సందర్భంగా గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి నైరుతి రెడ్డి చెన్నకేశవరెడ్డి టౌన్ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి రూరల్ కన్వీనర్ వైఎస్ఆర్సిపి నాయకులు అందరూ సమక్షంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి వారు చేసిన సేవలలో కొనియాడుతూ అందులో భాగంగా ఒకటి ఆరోగ్యశ్రీ, ఫీజు రివర్మెంట్ ఇలా పలు రకాల పథకాలను ప్రవేశపెట్టిన మహానీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చెప్పుకుంటూ పోతే ఆయన చేసిన మంచి పనులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిన మహానీయుడు , అలాంటి వ్యక్తి మన మధ్యలో లేరని ఎంతో బాధతో ఈరోజు ఆయనకు ఘన నివాళి అర్పించాము ఈరోజు కార్యక్రమంలో పామిడి టౌన్ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్, రామకృష్ణ నాయక్, సీనియర్ నాయకుడు, ఎద్దులపల్లి రామకృష్ణారెడ్డి, అనంతపురం వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి, పామిడి సూరి వాల్మీకి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మీసాల రామచంద్ర గారు, కొండాపురం భాస్కర్ రెడ్డి, పార్థిస్ రెడ్డి,టౌన్ బీసీ సెల్ నాగేష్ యాదవ్, మండల బీసీ సెల్ , ఓబులాపురం ఓబులేసు గారు, టౌన్ ఉపాధ్యక్షులు, తుల్లా భాయ్, సల్లుద్దీన్, శివ రాథోడ్,మాజీ సర్పంచ్ , చంద్రశేఖర్ రెడ్డి, నరసింహ, టౌను, ప్రధాన కార్యదర్శులు మండల సుధాకర్,బాలకృష్ణ,, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సాకే ఓబులేసు, మైనార్టీ నాయకులు, అన్వర్ ఖాన్, రజాక్, సాలెహ, మాజీ కౌన్సిలర్ రాజు, మండల నాయకులు, వైస్ ప్రెసిడెంట్,హరి, కటికిందపల్లి, వైస్ ఎంపీపీ, భర్త, నక్క ఓబులేసు, సీనా గారు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, శీను, ఉదయ్ ,వెంకటేష్, జాకీర్, జామ్, మైను, లాల్ బాషా, సుధాకర్ నాయక్, వెంకట్ గుప్తా, లాలప్ప, రమేష్,సాకల సుంకన్న, కొండాపురం రామంజి, దేవరాజ్, ముత్యాల రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు ఇతరులు,పాల్గొన్నారు యకులు కార్యకర్తలు ఇతరులు,పాల్గొన్నారు

**గార్లదిన్నె మండలంలోని కల్లూరు గ్రామంలో ....** మహానేత, దివంగత మాజీముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైయస్ఆర్ విగ్రహానికి గజ పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం పొంగళ్లు వండి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వైయస్ఆర్ గారు ప్రవేశపెట్టిన జలయజ్ఞం పథకంతో హంద్రీనీవా నిర్మించి రాయలసీమ రైతన్నలను ఆదుకున్నారని, భగీరథుడుగా



ప్రఖ్యాతి చెందాలని, అలాగే పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి పునాదులు వేశాడని, పేదవిద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ మరియు వసతి దీవెన ద్వారా విద్యార్థుల చదువులకు భరోసా కల్పించారని కొనియాడారు. సమాజంలోని ప్రతి పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం వంటి సంక్షేమ పథకాలతో మహానేత ప్రజల గుండెల్లో చిరస్మరనీయుడుగా నిలిచిపోయారన్నారు. ఆయన నేడు భౌతికంగా మన మధ్య లేకపోవడం రాష్ట్రానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చీమల శ్రీనివాసులు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ బాబు,కల్లూరు అధ్యక్షులు చిత్తంబరరెడ్డి,లక్ష్మీదేవి, కల్లూరు ఆర్ఎస్ అధ్యక్షులు ఈ భూతి గాంధీ,మండలం సోషల్ మీడియా అధ్యక్షులు వి.షారోన్ కుమార్, మండలం మైనారిటీ అధ్యక్షులు ఫోటో పీరా, ఏకే.నరసింహులు, బృందావనం రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ మాబు,మాజీ ఎంపీటీసీ రవి,తాటికొండ దేవా,సద్దల పుల్లన్న, చీమల కేశవయ్య, ఎల్లప్ప, ఉప్పర రామజనేయులు, కమలయ్య,టోపీ రామాంజనేయులు, అంగజాల నాగార్జున,దాదా, దస్తగిరి,భూలక్ష్మి, పిల్లల సింగర, పిల్లల మల్లికార్జున, సుదర్శన్ రెడ్డి, తూర్పుంటి శ్రీను, జాఫర్,తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేణులు పాల్గొన్నారు.

## చిత్తూరు- తిరుపతి



**17వ వర్ధంతి సందర్భంగా దొరవారిసత్రంలో...** వైసీపీ నాయకులు,కార్యకర్తల ఘన నివాళులు దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం దొరవారిసత్రం మండల కేంద్రం వద్దవున్నా వైస్ రాజశేఖరరెడ్డి విగ్రహనికి పూలమాల వేసి నివాళు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు రాహుల్ రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణించి 17 సంవత్సరాలు గడిచినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని అన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన చేపట్టి అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు పేదలు,రైతుల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, జలయజ్ఞం, పేదలకు ఆరోగ్యశ్రీ,పక్కా ఇళ్ల నిర్మాణం,రైతుకు వ్యవసాయ రుణమాఫీ వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు. కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



**సూళ్లూరుపేటలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ...** వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సూళ్లూరుపేట ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలు,రైతులు,మహిళలు, విద్యార్థులు మరియు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ గారు అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తు చేసుకున్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసిన మహానేత వైఎస్సార్ గారి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట మున్సిపల్ అబ్జర్వర్ జెట్టి వేణు యాదవ్,అలవల సురేష్,సూళ్లూరుపేట వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు వెల్లపాలెం కృపాకర్ రెడ్డి, నాగేశ్వరరావు స్వామి మాజీ ఆలయ చైర్మన్ చెన్నారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మీజురూ రామకృష్ణ,చిలక యుగంధర్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పోలూరు పద్మ,మాజీ చెంగాళమ్మ గుడి ట్రస్ట్ బోర్డు సభ్యురాలు ముంగర అమరావతి,మాజీ కౌన్సిలర్ పి.విజయలక్ష్మి,ఐత శ్రీధర్,కాకి శ్రీరామమూర్తి, భగవాన్ దాస్,తుపాకుల ప్రసాద్,వాకాటి బాబు రెడ్డి, పర్వతరెడ్డి రవి రెడ్డి,మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బందీల మహేష్,మల్లికార్జున రెడ్డి,బద్దిపూడి మోహన్ రెడ్డి,రాకేష్ యాదవ్,సురేంద్ర యాదవ్,ఎద్దల రాజా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని మహానేత వైఎస్సార్ కి నివాళు లర్పించారు. మహానేత వైఎస్సార్ ఆశయాలే మనకు స్ఫూర్తి. ఆయన సేవలు,సంక్షేమ పాలన ప్రజల హృదయాల్లో చిరస్మరణీయం అన్నారు.

**సూళ్లూరుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో...**





దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఇడుపుల పాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు, సూళ్లూరుపేట నియోజ కవర్గ సమన్వయకర్త డి.కిరణ్ కుమార్,జిల్లా నేతలు మరియు వివిధ నియోజకవర్గాల సమన్వయకర్తలు పాల్గొని వైఎస్ఆర్ ఘాట్ వద్ద అంజలి ఘటించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు లిమాట్లాడుతూ...వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా బంధువుగా ప్రజల మనసులు గెలిచిన గొప్ప నాయకుడని, దేశంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా,ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేసిన మహనీయుడు వైఎస్ఆర్ ని కొనియాడారు. సూళ్లూరుపేట సమన్వయకర్త"డి. కిరణ్ కుమార్" మాట్లాడుతూ. జలయజ్ఞం పేరుతో రైతుల అభివృద్ధికి పాటుపడి రైతుల ఆపద్బాంధవుడిగా,రాజీవ్ ఆరోగ్యశ్రీతో పేద ప్రజలకు సంజీవనిగా నిలిచారని కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పార్టీని గెలిపించిన మహానేత వైఎస్ఆర్‌ని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తపాల దామోదర్ రెడ్డి,గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త నరసింహులు, అడ్మినిస్ట్రేటివ్ చైర్మన్ రత్నం,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు హరికృష్ణ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్,లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు మధుకర్ బాబు,సూళ్లూరుపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శ్వేత, దొరవారిసత్రం మండల మహిళా అధ్యక్షురాలు చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కడప



**బ్రహ్మంగారిమఠంలో ...** మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి వేడుకలు బ్రహ్మంగారిమఠం నాలుగు రోడ్ల కూడలి వద్ద ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు మేకల రత్న కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కీర్తిశేషులు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అన్ని వర్గాలకు మేలు చేశారని వారు కొనియాడారు. 108,104, అలాగే ఆరోగ్యశ్రీ,పేద బడుగు వర్గాలశీదరికీ ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డి దే అని వారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం రోజునే రైతులందరికీ ఉచిత కరెంటు పై సంతకం చేసిన ఘనత ఆయనదేనన్నారు. అనంతరం అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ బీఎస్ నారాయణరెడ్డి,జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి,రాష్ట్ర మాజీ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రహ్మణ్యం,మండల ఉపాధ్యక్షుడు వైవీ సుబ్బారెడ్డి,ఎల్లటూరి శివారెడ్డి,ఉప మండల అధ్యక్షుడు రాజా నాయుడు,తిప్పన నాగార్జున నాయుడు,స్టూడెంట్ విభాగం అధ్యక్షుడు భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి,బద్దెల శ్యాంసుందర్ రెడ్డి,బండి సుబ్బరాజా,జోగయ్య,అనంతరెడ్డి,శీలం లక్ష్మీనరసయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ గాజుల రామయ్య మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు






**అనంతపురం – సూర్య వాస్తవం :** జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో భగత్ సింగ్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వవిద్యాలయ సహకారంతో 'మన ప్రకృతి -- మన ఎస్కేయూ' నినాదంతో వేప వనం కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా విశ్వవిద్యాలయ ప్రధాన ద్వారం వద్ద కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు.

పర్యావరణ ప్రేమికుడు డిస్కవర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు వాటిని బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. విశ్వవిద్యాలయంలోని ప్రతి అధ్యాపకుడు, విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు.నేషనల్ వెల్ఫేర్ కౌన్సిల్ చైర్మన్ సూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటి వాటిని సంరక్షించడం నిరంతర ప్రక్రియగా కొనసాగాలని సూచించారు. పవన్ కళ్యాణ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ ఎన్‌వీఆర్ జ్యోతికుమార్, రిజిస్ట్రార్ రమేష్ బాబు, బళ్ల పల్లవి, డిస్కవర్ అనిల్ కుమార్, సూర్య ప్రకాశ్ రెడ్డి, ప్రిన్సిపాల్ అంజనేయులు, వైస్ ప్రిన్సిపాల్ ముని నారాయణప్ప, జి.వి. రమణ, వెంకట్ నాయుడు, శ్రీనివాసులు, పెద్దన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు. భగత్ సింగ్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు గాండ్ల జయంత్ వర్ధన్, మంజునాథ్, సాయి శివ, రాఘవ, మధు, ఉదయ్, శరత్, విద్యార్థి సంఘ నాయకులు రాఘవ, గోపాల్‌తో పాటు రాప్తాడు టీడీపీ నాయకులు రాప్తాడు గణేష్, నారాయణ స్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



**ఉరవకొండలో ...** జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఉరవకొండ నియోజకవర్గంలో జనసేన శ్రేణులు ఘనంగా నిర్వహించారు. నియోజక ్వర్గ ఇంచార్జి గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో ఉరవకొండ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొదటగా ఎమ్మార్వో కార్యాలయం వద్ద జనసేన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని కార్యకర్తలకు వినిపించారు.

### భారీ బైక్ ర్యాలీ



అనంతరం ఎమ్మార్వో కార్యాలయం నుంచి ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ పోలీస్ స్టేషన్, బస్టాండ్, బైపాస్, కనేకల్ క్రాస్, అయ్యప్పస్వామి గుడి, పాత ఊరు, టవర్ క్లాక్, కవిత హోటల్ సర్కిల్ మీదుగా సాగింది. 100కు పైగా బైకులతో నిర్వహించిన ర్యాలీతో ఉరవకొండ వీధులు జనసేన నినాదాలతో మారుమోగాయి.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి గౌతమ్ కుమార్ మాట్లాడుతూ, యువత పవన్ కళ్యాణ్ ని స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలి ఎందుకంటే ఓటమి ఎదురైనా తనతో పాటు తన ఫ్యామిలీని ఎంతో నీచంగా మాట్లాడిన ఎన్నో విదాలుగా అవమానించిన తట్టుకొని చరిత్ర గర్వించదగ్గ విజయం సాధించిన జనసేనాని పవన్ కళ్యాణ్ అని కొనియాడారు .

ఈ కార్యక్రమంలో ఉరవకొండ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, వజ్రకరూరు కేశవ్, విడపనకల్ గోపాల్, బెలుగుప్ప సుధీర్, మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్ నాగరాజు, మండల నాయకులు మధు, మణికుమార్, అనిల్, శివ, రాము, సాయి, ధనుంజయ, నీలకంఠ, రమణ, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.అలాగే జనసేన మండల కన్వీనర్లు, మండల కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### పెన్నాహోబిలంలో ప్రత్యేక పూజలు

పెన్నాహోబిలం ఆలయ కమిటీ మెంబర్ జనసేన సీనియర్ నాయకుడు బోయ దేవేంద్ర జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని పెన్నాహోబిలం ఆలయంలో పవన్ కళ్యాణ్ పేరుమీద అర్చన పూజ కార్యక్రమం చేయించడం జరిగింది అని వివరించారు.

**పామిడి పట్టణంలోని పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ సన్నిధిలో...** జనసేనపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని



పురస్కరించుకొని జనసేన నాయకులు పంచముఖ ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకం, అర్చనలు ఆకుపూజలు చేయించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడే గొప్ప నాయకుడని, 8 ఏళ్లుగా పార్టీని నలిపి ఓటమి చెందినా పట్టు వీడని విక్రమార్కుని వలె విమర్శలే ఆయుధముగా మలుచుకొని రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నాడన్నారు. ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గ పులివెందులకు కూడా త్రాగునీరు సాగునీరు అందించిన ఘనత పవన్ కళ్యాణ్ దే అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కష్టాల్లో బాధల్లో ఉన్నప్పుడు ఆదుకున్న ఏకైక ఆప్తుడు వీరుడు పవన్ కళ్యాణ్ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రభాకర్ చౌదరి బొల్లు.శ్రీనివాసులరెడ్డి, జింకల సంజీవ, గౌస్ పీరా, మోహన్ కృష్ణ, శివశంకర్,వడ్డే రాము, కత్రిమలసుబ్బు, నరేష్,దాదాకలంధర్, జమీర్ సూర్య, షేక్షావలి, అంజినాయక్,పవన్ కుమార్, రాజశేఖర్, శ్రీరాములు, గోమాతి శంకర్,టీటీ రమణ డీలర్ కుమార్, హుస్సేన్ పీరా బాబావలి మండ్ల శ్రీనివాసులు పూల ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.





**నంద్యాలలో ...**జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ ఆధ్వర్యంలో మెగాయూత్ ఫోర్సు సభ్యులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి రవి కుమార్ దొడ్ల సురేష్ చౌదరి, నంది గళ్ళ సందీప్, సింహాసనం నగేష్ బ్లడ్ అచ్చు,సాయి జయంత్ కామిని కిరణ్ కుమార్శ్రవణ్ కుమార్ లోకేష్ చరణ్ పబ్బతి వెంకటేష్ పిచికే వెంకటేష్ భూమా సంధాని, నాగార్జున విశ్వ నగర్ అబ్దుల్ భాష, శిషావలి గౌస్పాడు దూదేకుల దస్తగిరి, సంఘ జయంతి గుజరాతి వెంకటేష్ రెడ్ రోజ్ కృష్ణ ,వెంకటసుబ్బయ్య సుధా మోహన్ రెడ్డి ఠాగూర్ సీనియర్ మెగా అభిమానులు లక్ష్మీకాంత్ అన్న ,పసుపులేటి ప్రసాద్ తదితరుల సమక్షంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక పట్టణంలోని రామ్‌నాథ్ థియేటర్లో కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దాదాపు 100 మంది మెగా అభిమానులు, జనసైనికులు రక్త దాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అభిమానులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. రామ్ నాథ్ థియేటర్ నుంచి పట్టణంలోని బొమ్మల సత్రంలో ఉన్న సిపిఆర్ లాడ్జి వరకు బైక్ ర్యాలీని కొనసాగించారు. సిపిఎర్ ఫంక్షన్ హాల్లో నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆయు రారోగ్యాలు బాగుండాలని, రాష్ట్రానికి ఆయన ఉపముఖ్యమంత్రి అయిన తర్వాత ఎంతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గిరిజన ప్రాంతాలలో , గ్రామాలలో రోడ్లు వేయించిన ఘనత ఒక పవన్ కళ్యాణ్‌కి దక్కుతుందని హర్షం వ్యక్తం చేశారు.



**డోన్ ...** ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేన నాయకుడు అలా మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తలసేమియా బాధిత చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరం కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ రక్తదానం మహాదానం అని, ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడగలదని పేర్కొన్నారు. ముఖ్యంగా తలసేమియా చిన్నారులకు నిరంతరం రక్తం అవసరమవుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమని తెలిపారు.అనంతరం పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రక్త దాన శిబిరంలో పాల్గొన్న దాతలను అభినందించి, సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**నాయుడుపేటలో...** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నాయుడుపేటలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ జనసైనికుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. అనంతరం పార్టీ కార్యాలయంలో యువజన విభాగం లోగో, గీతం ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. చివరగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీ సీనియర్ నాయకుడు అట్ల కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన బైక్ ర్యాలీలో నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పాల్గొన్నారు. భారీ సంఖ్యలో జనసేన నాయకులు, జనసైనికులు,






వీరమహిళలు, యువత బైక్‌లపై ర్యాలీలో పాల్గొన్నారు. పార్టీ జెండాలు చేతబట్టి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

గాంధీ మందిరం వద్ద ప్రారంభమైన ర్యాలీ దర్గా, అంబేద్కర్ విగ్రహం, అమరావతి సర్కిల్ మీదుగా నాయుడుపేట జనసేన పార్టీ కార్యాలయం వరకు ఉత్సాహభరితంగా సాగింది. ప్రధాన రహదారుల వెంట జనసేన జెండాలతో సందడి నెలకొంది. ఈ సందర్భంగా జనసేన యువజన విభాగం లోగో, గీతం ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఉత్సాహంగా తిలకించారు. ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ.. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ విజయానికి పవన్ కళ్యాణ్ అందించిన నాయకత్వం కీలకమన్నారు. రాజకీయ ప్రయాణంలో ఎదురైన ఓటములు, అవమానాలను లెక్కచేయకుండా సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల కోసం పోరాడిన తీరు ప్రతి జనసైనికుడికి స్ఫూర్తిదాయకమన్నారు.



### సిద్ధాంతమే ముఖ్యం.. ప్రజాసేవే ధ్యేయం

ఓటమి వచ్చినా వెనక్కి తగ్గకూడదని, ఎన్ని అవమానాలు ఎదురైనా సిద్ధాంతాలను వదులుకోకూడదని పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రస్థానం నేర్పిందన్నారు. ప్రజల కోసం నిలబడితే ఒకరోజు ప్రజలే అండగా నిలుస్తారని పేర్కొన్నారు.జనసైనికుడికి పదవి ముఖ్యం కాదు.. అధికారం ముఖ్యం కాదు.. డబ్బు ముఖ్యం కాదు.. ప్రజల కోసం పనిచేయడం, పార్టీ సిద్ధాంతాలను కాపాడటం, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును నిర్మించడమే ముఖ్యమని ఉయ్యాల ప్రవీణ్ స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసం పవన్ కళ్యాణ్ తీసుకునే ప్రతి నిర్ణయాన్ని అర్థం చేసుకుని, పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి జనసైనికుడిపైనా ఉందన్నారు.

### "పదవులు తుచ్ఛం.. ప్రజాసేవే లక్ష్యం!

స్వార్థం కాదు.. సమాజ హితమే మన ధ్యేయం"అని ఉయ్యాల ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలు, రెండు మున్సిపాలిటీలకు చెందిన జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీ, యువజన విభాగం కార్యక్రమం, అన్నదానంతో నాయుడుపేటలో జనసేన శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

**బ్రహ్మంగారిమఠం....**ంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కూడలిలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకుని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక బలిజ, తెలగ, కాపు అన్నదాన సత్రం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. అశ్వమేధ రథంపై పవన్ కళ్యాణ్ భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేసి, బాణాసంచా పేలుస్తూ, డప్పు వాయిద్యాల నడుమ మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కూడలి వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అక్కడ పవన్ కళ్యాణ్ పాటలకు అభిమానులు, జనసైనికులు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "పవన్ కళ్యాణ్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు" అంటూ నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన వేలాది మంది ప్రజలకు, పవన్ కళ్యాణ్ అభిమానులకు, జనసైనికులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బలిజ, కాపు, తెలగ అన్నదాన సత్రం అధ్యక్షుడు దరిమిశెట్టి శ్రీనివాసులు (అశోక్ రాయల్), కల్లూరు సద్దాం హుస్సేన్, కొక్కు రవి రాయల్, ఆకుల విజయ్, మాజీ వార్డు సభ్యుడు ధర్మిశెట్టి రాజేష్, అంబిశెట్టి వెంకటసుబ్బయ్య, ధర్మిశెట్టి మురళి, కొమ్మ కుమార్ సప్లయర్స్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



